1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | ఆగస్టు 01, 2024 | www.navatelangana.com

జవహర్ నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి గ్రామంలో ఉన్న నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తూ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నది జవహర్ నవోదయ విద్యాలయం. నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాల కోసం సెప్టెంబర్ 16 వరకు దరఖాస్తులను సమర్పించాలని పాఠశాల ప్రిన్సిపాల్ నాగభూషణం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతూ ఉండాలని, విద్యార్థులు తప్పనిసరిగా ఉమ్మడి జిల్లా పరిధిలో నివసిస్తూ ఉండాలి. అభ్యర్థులు 01.05.2013 నుంచి 31.07.2017 మధ్య జన్మించి ఉండాలని, మూడు, నాలుగు, అయిదు తరగతులు ప్రభుత్వ లేదా ప్రభుత్వామోదిత పాఠశాలల్లో చదినవారు అర్హులు. ప్రవేశ పరీక్ష తేదీ 18.01.2025 ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నేటి నుండి బియ్యం పంపిణీ

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో ఆహార భద్రత కార్డుదారులు నేటి నుండి రేషన్ షాప్ ల వద్ద నుండి ఉచిత బియ్యాన్ని పొందాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్డుదారులు మొత్తం 435751నికి 5952.301 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేటాయించినట్లు పేర్కొన్నారు.30237 అంత్యదయ కార్డుదారులకు 883.646 టన్నులు, అన్నపూర్ణ ఆహార బద్రత కార్డుదారులు మొత్తం-63 కార్డులకు 0.420 మెట్రిక్ టన్నులు, జిల్లాలోని మొత్తం 466051 కార్డులకు 6836.367 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించబడినట్లు పేర్కొన్నారు. ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి లబ్దిదారునికి 6 కిలోల చొప్పున, అంత్యోదయ కార్డుదారునికి 35 కిలోల చొప్పున, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోల చొప్పున నేటి నుండి బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్ షాప్ డీలర్లు సమయానికి అనుగుణంగా షాపులను తెరిచి ఉంచి బియ్యం సరఫరా చేయాలని సూచించారు.

కష్టపడి పని చేస్తేనే ఫలితం

- ఐటీఐల స్థాయి పెంచేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు
- జిల్లాలో నల్గొండ బాలురు, బాలికలు, అనుముల, డిండిలలో నిర్మాణాలు

కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేస్తే మంచి ఫలితం దక్కుతుందని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఆవరణలో నిర్మాణంలో ఉన్న నైపుణ్యాల అభివృద్ధి కేంద్రం, అడ్వాన్సు టెక్నాలజీ కేంద్రాల (ఏటీసీ) పనులను తనిఖీ చేశారు. ప్రభుత్వ బాలుర, బాలికల పారిశ్రామిక శిక్షణ సంస్థలను సందర్శించడమే కాకుండా వివిధ వృత్తులలో శిక్షణ పొందుతున్న అభ్యర్థుల తరగతి గదులకు వెళ్లి వారితో మాట్లాడారు. కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రాం అసిస్టెంట్, ఎలక్ట్రిషన్ వర్క్ షాప్ తదితర తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కడినుండి వచ్చారని? ఏం చదివారని? ఏ ట్రేడ్ లో శిక్షణ పొందుతున్నారని? ఐటీఐలో చేరడం వల్ల ఉపాధి కలుగుతుందని ఎలా తెలిసిందని? విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఉన్నత స్థానంలో ఉండాలంటే బాగా కష్టపడి పని చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 65 అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల నిర్మాణం చేపట్టగా, నల్గొండ జిల్లాలో నల్గొండ బాలురు, బాలికలు, అనుముల, డిండిలలో వీటి నిర్మాణాలను చేపట్టి నట్లు తెలిపారు. ఒక్కో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ రూ.6కోట్లా70లక్షలతో నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. జిల్లా విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అధ్యాపకులు సమయపాలన పాటించాలి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలుర బాలికల ఐటిఐ ప్రిన్సిపాల్ లు, లెక్చరర్లతో మాట్లాడుతూ సిబ్బంది, ఉద్యోగులందరూ ప్రోటోకాల్ ప్రకారం విధులకు హాజరు కావాలని, ఎవరు గైర్ హాజరు కావద్దని అన్నారు. డిసెంబర్ లోపు నిర్మాణంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలను పూర్తి చేసి అప్పగించాల్సిందిగా కోరారు. వీటిని త్వరగా పూర్తి చేసేందుకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట టీఎస్ఐబీసీ జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, మేనేజర్ నాగరాజు, ప్రిన్సిపాల్ నరసింహ ఉన్నారు.

జర జాగ్రత్త...

పెచ్చులూడుతున్నాయి

- ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి
- రాత్రిపూట కోతుల ఆవాసం



నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని ఒగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం స్లాబు పెచ్చులుడుతున్నాయి. 2001లో ఈ భవనాన్ని ప్రారంభించారు. వర్షపు నీరు స్లాబుపై నిలువ ఉండటం, స్లాబు పై ఉన్న ట్యాంక్ నీరు సైతం ప్రవహించడం ఫలితంగా స్లాబ్ నాని పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. భవనంలోని ఓపి గది పెచ్చులు పూర్తిగా ఊడిపోయాయి. ఎప్పుడు రోగుల మీద పడుతుందో తెలియని పరిస్థితి ఉంది. భవనంలోని ల్యాబ్, ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్ గదుల స్లాబు పెచ్చులు సైతం ఊడిపోతున్నాయి. భవనం ముందు భాగంలో కిటికీ పూర్తిగా ధ్వంసం కావడంతో కోతులకు ఆవాసంగా మారింది. దీంతో అక్కడ పనిచేసే స్వీపర్ కోతుల బాధను భరించలేక ధ్వంసమైన కిటికీ చెక్కలు, వైర్లు అడ్డుపెట్టి కట్టిన పరిస్థితి ఉంది.

ఉన్నత అధికారులకు నివేదించాం : యోగస్వి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి



భవనంలోని అన్ని గదుల పెచ్చులు ఊడి ఇబ్బందికరంగా మారింది. ఇదే విషయాన్ని డీఎంహెచ్ఓ కు, స్థానిక ప్రజాప్రతినిధులకు నివేదించాం. పరిస్థితిని వారికి వివరించడంతో సానుకూలంగా స్పందించారని, త్వరలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ పాఠశాలల్లో, సంక్షేమ వసతిగృహాల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమై అల్పాహారం, భోజనం అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శ్రీనివాస్‌నగర్ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు ఉదయం అందిస్తున్నఅల్పాహారాన్ని పరిశీలించి నాణ్యత లేకపోవడంతో హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి పోషకాలు లేని అల్పాహారాన్ని విద్యార్థులకు అందిస్తున్నారా అనిప్రశ్నించారు. అల్పాహారంలో ప్రతిరోజు ఉదయం పెట్టే అల్పాహారం లిస్టును, బుధవారం లిస్టును తనకు అందించాలని ఆదేశించారు అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించివిద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోని తల్లిదండ్రులు గర్వపడేలా అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థులకు ఎలాంటిసమస్య వచ్చినా నేరుగా తనకు తెలియచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాలాజీనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంద అడుగుల జాతీయ జెండా స్థూపం నిర్మాణ పనుల పరిశీలన

ఆగస్టు 15న 8వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో చేపడుతున్న వంద అడుగుల జాతీయ జెండా స్థూపం నిర్మాణ పనులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ స్థూపం నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు .అదేవిధంగా పాత జిమ్ ఏరియాను పూర్తిగా తొలగించి కొత్తగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

వ్యవసాయ పట్టా పాస్ బుక్ కలిగినటువంటి ప్రతి రైతు కూడా రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోల్మంతల్ పహాడ్ స్టేజ్ వద్ద ఉన్న రైతు వేదిక నందు మండల వ్యవసాయ అధికారులు చేపడుతున్న రైతు బీమా నమోదు ప్రక్రియను వారు పరిశీలించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త పట్టా పాస్ బుక్కు కలిగినటువంటి రైతులందరూ కూడా రైతు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ రుణాలు తీసుకున్నటువంటి రైతులందరూ కూడా రుణాలను రెన్యువల్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారులు ప్రతిరోజు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ వెంకన్న, ఏఈఓ సురేష్, సర్దార్, రైతులు తదితరులు ఉన్నారు.

సమస్యలకు నిలయంగా సంక్షేమ హాస్టళ్లు

- పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని సంక్షేమ శాఖ హాస్టలు సమస్యలకు నిలయంగా మారాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ ఆరోపించారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు మారిన విద్యార్థుల బతుకులు మారవా అని ప్రశ్నించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలేదన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. హాస్టల్లో కనీస సౌకర్యాలు టాయిలెట్స్, అన్ని ఫ్యాన్లు, మంచినీరు కూడా అందనటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితిలో పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు భోజనం బాగుండడం లేదని కొంతమంది కళాశాల హాస్టల్ వార్డెన్ల దృష్టికి తీసుకెళ్తే వ్యక్తిగతంగా టార్గెట్ చేసి అసభ్య కరంగా మాట్లాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్ల లో ఏఎస్డబ్ల్యూఓ, బీసీడబ్ల్యూఓ, ఏటిడిఓ ల పర్యవేక్షణ కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ స్పందించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టని హెచ్ డబ్ల్యూ పై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఏఎస్‌డబ్ల్యూఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు స్పందన హర్షవర్ధన్, యశ్వంత్, నవదీప్, ప్రశాంత్, నిశ్వంత్, కిరణ్ ,సాయి, సన్నీ, మౌనిక, పావని, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ - చండూరు

సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి సహకారం తో చండూరు మండలంలో అన్ని గ్రామాల్లోని 63 కుటుంబాలకు మంజూరైన రూ.20,14,500 మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం మండలకేంద్రంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రాజ గోపాల్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు సుజా ఉద్దిన్, పల్లె వెంకన్న గౌడ్ , జిల్లా నాయకులు పోల వెంకట్ రెడ్డి, కావలి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సాపిడీ రాములు, చొప్పరి వెంకన్న, గాదె సత్తయ్యపి . యాదయ్య, మాజీ ఎంపిటిసి ఇ రిగి రాజు బీ .యాదయ్య, నాతాల విష్ణు, కడారి లక్ష్మన్ పాల్గొన్నారు.



రెండు కార్లు ఢీ

- పలువురికి గాయాలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో పలువురికి గాయాలైన ఘటన బుధవారం నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు ,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మాచర్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు, హైదరాబాదు నుండి ఆంధ్ర వైపు వెళ్తున్న కారు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని బుద్ధవనం వద్ద గల మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. రెండు కార్లలో ప్రయాణం చేస్తున్న నాగలక్ష్మి , దినకర్, రాజు, సిద్ధార్థ ,సతీష్ ,సంతోషులకు గాయాలయ్యాయి.గాయాలపాలైన వీరిని స్థానిక కమల నెహ్రూ ఏరియాస్పత్రిలో చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. ఈ మేరకు స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని నందిపాడుకు చెందిన అంగరాజు అంజిబాబు పెయింటర్ అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబానికి పెయింటింగ్ (సీఐటీయూ) యూనియన్ తరపున రూ. 6 వేల నగదు, బియ్యం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు పొంది ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా కార్మిక సంఘం. ఉపాధ్యక్షులు బియ్యం నాయుడు , యూనియన్ అధ్యక్షులు మంద రాజు, కోశాధికారి పాశం గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి ఎస్పీ సైదులు నాయక్, హలీం భాయ్ ,బుజ్జిబాబు, సురేందర్, క్రాంతి ,నాగేందర్ ,విజయ్, కిరణ్, గౌస్, కోటేసు, సుధాకర్ నాగయ్య , వెంకన్న శివ తదితరులు పాల్గొన్నారు.



సాగర్‌కు కొనసాగుతున్న వరద ఉధృతి

- సాగర్ జలాశయంకు 2,17,239క్యూసెక్కుల ఇన్ ఫ్లో
- సాగర్ నీటిమట్టం 527.20 అడుగులు



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ జలాశయానికి భారీ వరద పోటెత్తుతోంది. గత మూడో రోజులుగా శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు 2,18,622 క్యూసెక్కుల వరద ఉధృక్తి కొనసాగుతుంది. బుధవారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 526.80 అడుగుల వద్ద నీరు నిల్వవుంది. ఇది 161.9678 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 5,944 క్యూసెక్కుల నీరు, ఎస్ఎల్‌బిసి ద్వారా 900క్యూసెక్కుల నీటిని మొత్తం 6844క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎడమ కాలువకు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల లేదు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు కాగా ప్రస్తుతానికి 884.50 అడుగుల వద్ద నీరు నిల్వవుంది. శ్రీశైలం జలాశయానికి ఎగువ నుండి 3,62,411 క్యూసెక్కుల వరద జలాశయానికి వచ్చి చేరుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు 10 క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజురోజుకు పెరుగుతుంది. శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే మరో వారం,పది రోజుల్లో నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉన్నది. సాగర్ జలాశయనికి నీటి ప్రవాహం పెరుగుతుండడంతో ఎడమ కాలువ కింది రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. సాగు నీటి విడుదలపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వరద ఇలాగే కొనసాగితే రెండు, మూడు రోజుల్లో ఎడమ కాల్వకు నీటి విడుదల చేసే అవకాశముంది.

2న సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

- హాజరుకానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి
- డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 2న నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువకు నీటిని విడుదల చేయనున్నట్టు డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాప్ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్న, చిన్న కారు రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు జయ్‌వీర్‌రెడ్డితో పాటు పలువురు శాసనసభ్యులు హాజరవుతారని తెలిపారు. ఎడమ కాలువకు నీటి విడుదల ద్వారా నల్లగొండ, ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలు సేద్యం అవుతాయని, రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సాగర్ రిజర్వాయర్ నిండితేనే ఎడమ కాలువకు నీరు విడుదల చేసే వారిని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా సాగర్ రిజర్వాయర్ లోకి వరద నీరు వచ్చిన వెంటనే నీటిని విడుదల చేయడానికి నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. మొదటి,రెండో విడతల్లో నల్గొండ జిల్లాలో సుమారు రూ.1100 కోట్లకు పైగా రైతులకు రుణమాఫీ జమ అయ్యిందని తెలిపారు. ఈ సమావేశంలో నల్లగొండ మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాదూరి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, పిల్లి గిరి, కూసుకుంట్ల రాజిరెడ్డి, యరమాద మోహన్ రెడ్డి, నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కార్యాలయాలకు

నూతనభవనాలు నిర్మించాలని ధర్నా

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలు నిర్మించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండలాల విభజనలో భాగంగా మాడుగులపల్లి మండలం ఏర్పడి దాదాపు ఎనిమిదేండ్లు కావస్తున్నప్పటికీ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం,పోలీస్ స్టేషన్,మండల పరిషత్ కార్యాలయం, అగ్రికల్చర్ ఆఫీస్, ఉపాధిహామీ ,సంఘబంధం కార్యాలయలయాల భవనాలు నిర్మించకపోవడం దురదృష్టకరమన్నారు. మూడు నియోజకవర్గాల సెంటర్‌గా మాడుగులపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడంలో అలసత్వం వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించి వెంటనే ప్రభుత్వ కార్యాలయాల నూతన భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, కృష్ణయ్య, నర్సిరెడ్డి, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, విష్ణు, నాగయ్య, ఎల్లయ్య, యాదయ్య, సత్తిరెడ్డి, వెంకట్రెడ్డి, చిట్టి ,తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలపై కేవీపీఎస్ సర్వే

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్, పెద్ద కాపర్తి గ్రామంలో ఉన్న బీసీ బాలుర హాస్టళ్లలో సమస్యలపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంటిపాక కృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ మాట్లాడుతూ . పెద్ద కాపర్తి గ్రామంలో బీసీ బాలుర హాస్టల్‌లో మరుగుదొడ్లు సరిపడా లేవన్నారు. రూమ్ లలో ఫ్యాన్లు, డోర్లు ,కిటికీలు లేవన్నారు. కరెంటు పోతే జనరేటర్ లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాములు, తేళ్లు సంచరిస్తున్నాయని విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే సంక్షేమ హాస్టల్లో అధికారులు చొరవ తీసుకొని తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దండు ర,వి మండల కార్యదర్శి బాబురావు, గాదే ఎల్లేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ కసర్ల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | ఆగస్టు 01, 2024 | www.navatelangana.com

పూణే లింగన్న ఆశయ సాధనకు కృషి



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

న్యూడెమోక్రసీ భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ నాయకులు పూణే లింగన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు అలుగుబెల్లి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తుమ్మల పెన్‌పహాడులో పూణేం లింగన్న ఐదో వర్ధంతి సభను గ్రామ కార్యదర్శి నల్గొండ నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అలుగుబెల్లి వెంకటరెడ్డి మాట్లాడారు. లింగన్న దోపిడీ పీడన అణిచివేత లేని అంతరాలు లేని అందరూ సమానంగా బతికే సమాన సమాజం కోసం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పోతురాజు ప్రతాప్, కళంచల లింగయ్య, పిట్టల లింగయ్య, కొరివి అంజయ్య, బాదే రాములు, అల్లి వీరయ్య, వరికుప్పల వెంకులు, బోలక గణేష్ పాల్గొన్నారు.

'సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి'



నవతెలంగాణ-తుంగతుర్తి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని, ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో స్థానిక ఎస్సై ఏడుకొండలు షీ టీం ఎస్సై నీలిమ ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు ఫేస్బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వాడిన సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులతో చాటింగ్ చేయవద్దు అన్నారు. ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనకు గురిచేసిన, వేధించిన టోల్ ఫ్రీ నెంబర్లు100, 181కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి పాల్గొన్నారు.

అందరికీ అందని రుణమాఫీ

- మండలంలో సుమారు 30శాతం మందికే రుణమాఫీ !
- ఎదురు చూస్తున్న వేల మంది రైతులు
- బ్యాంకర్ల తప్పిదాల వల్ల మరికొందరికి తప్పని తిప్పలు
- సవరణల విషయంలో అధికారుల జాప్యం

నవతెలంగాణ-చింతలపాలెం

ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కొందరికే ఆనందోత్సాహం కలిగిస్తూ.. ఎక్కువమందికి నిరుత్సాహాన్నే మిగిల్చింది. రెండు లక్షలలోపు పంట రుణం తీసుకున్న అన్నదాతల రుణాలను లక్షాయాభై వేలు మాఫీ చేసినట్టు ప్రకటనలు గుప్పిస్తున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. మండలంలో ఇప్పటి వరకు 30 శాతం మందికి మాత్రమే రుణాలు మాఫీ అయ్యాయనే ఆరోపణలు వస్తున్నాయి. మిగతా వారు తమ రుణాలు ఎప్పుడు మాఫీ అవుతాయని ఎదురుచూస్తున్నారు. మొదటి, రెండవ విడతల్లో 30 శాతం పంట రుణాలు మాఫీ అయిన వారిలో ఎక్కువ మంది రూ.10 వేల నుండి రూ. లక్ష యాభై వేల లోపు వారే.. లక్ష, ఆపైన రుణాలు తీసుకున్న రైతుల్లో కొంత మందికి ఇప్పటికీ రుణమాఫీ కాలేదు. వాస్తవానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్టు ఆగస్టు 15 లోగా అందరికి రుణమాఫీ జరగాలన్నారు. కొందరికి రుణ మాఫీ జరిగి, మరికొందరికి జరగకపోవడంతో రైతులు ఆయోమయానికి గురవుతున్నారు.

30 శాతం మందికే మాఫీ..

మండలంలో కొన్ని వేల మంది పంట రుణమాఫీకి అర్హులుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. వీరు వివిధ బ్యాంకుల్లో రెండు విడతలుగా 2116 మందికి కొంత నగదు ప్రభుత్వం జమ చేసింది. ఇంకా కొన్ని వేల మంది రైతులకు సంబంధించి రుణ మొత్తం మాఫీ కావలసి ఉంది. పదివేల నుండి ఆపైన పంట రుణాలు తీసుకున్నవారు వీరిలో ఎక్కువగా ఉన్నారు.

బ్యాంకుల కొర్రీలు..

మారో పక్క రుణమాఫీ జరిగినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల తమ ఖాతాల్లో డబ్బులు జమకాక రైతులు అయోమయానికి గురవుతున్నారు. మండలంలో సుమారు 500 మందికిపైగా రైతులు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. పొరపాట్ల సవరణకు అవకాశం లేదని బ్యాంకు అధికారులు ఖరాఖండిగా చెబుతుండడంతో వారు దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు. కొంత మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ డబ్బులు జమ చేసినా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ఫెయిల్ అని వస్తోంది. రుణమాఫీ క్లియర్ చేసిన రైతులకు మాఫీ డబ్బులు జమ కావడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువగా వినిపిస్తున్నాయి. రైతులు తమ పంట రుణాన్ని మాఫీకి ముందే క్లియర్ చేయడంతో మాఫీ డబ్బులు ట్రెజరీ దగ్గరే ఆగిపోతున్నట్టు తెలుస్తోంది. కొందరు మృతి చెందడం, ఖాతా నెంబర్లలో పొరపాట్లు, ఖాతాలు బ్లాక్ కావడం, కొందరి ఆచూకీ లభించకపోవడం, కొందరి ఆధార్ నంబర్లు ఇద్దరు, ముగ్గురికి నమోదు కావడం తదితర సమస్యల వల్ల రుణమాఫీ డబ్బులు నిలిచిపోయాయి. వీటిని సవరించే విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేకపోవడంతో బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు ఏమీ చేయలేకపోతున్నారు.

మ్యాపింగ్ జరగక..

ప్రభుత్వం కుటుంబానికి రూ. రెండు లక్షల వరకే పంట రుణమాఫీ



చేస్తోందని, ఒక్కో కుటుంబంలో భార్యాభర్తలు కలిసి రూ రెండు లక్షలకు పైగా రుణాలు పొందిన ఉదంతాలున్నాయి. ఇలాంటివారి విషయంలో ఫ్యామిలీ గ్రూపింగ్ చేయాల్సి ఉంటుంది. తద్వారా స్పష్టత వచ్చి ప్రభుత్వం మాఫీ డబ్బులు ఖాతాల్లో జమ చేసే వీలుంటుంది. కానీ మండలంలో అది జరగకపోవడంతో ఇటువంటి ఖాతాల్లో డబ్బులు జమకాలేదు. ప్రభుత్వం రుణ మాఫీ ఖాతాల వివరాలను మూడు విభాగాలుగా గుర్తించింది.

అమలులో డొల్ల..

మొదటి, రెండో విడతలలో లక్ష యాభై వేల వరకు రుణం ఉన్న రైతులకే రుణమాఫీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది. జూలైలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు తాజాగా పంద్రాగస్టు ముందు రోజు లక్ష లోపు రెండు లక్షల వరకు రుణం ఉన్న రైతులకు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రకటన వెలువడే సమయానికే ఆర్థిక శాఖ నుంచి బ్యాంకులకు డబ్బులు విడుదలైనట్టు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆచరణలో ఇది ఎక్కడా కానరావడం లేదు. కాంగ్రెసు పార్టీ 2023 సంవత్సరం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మేరకు రూ. రెండు లక్ష వరకు రుణం ఉన్న రైతులకు మాఫీ చేయనున్నట్టు చేసిన వాగ్దానం నిలబెట్టు కోవాలని, ఇప్పటికీ రూ. లక్ష యాభై వేలు లోపు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రుణమాఫీ మాకు వర్తించలేదు: కందుల వెంకటరెడ్డి (రైతు)



నేను రేవూరు కెనరా బ్యాంకులో సకాలంలోనే లక్ష రూపాయల వ్యవసాయ రుణం తీసుకున్నాను. కానీ రుణమాఫీ ప్రక్రియ మాకు వర్తించలేదు. దీనికి వ్యవసాయ కార్యాలయంలో అధికారులు అడగగా నా పేరు డేటా మ్యాపింగ్ కాలేదని సమాధానం చెబుతున్నారు. బ్యాంకు వారు ఏమైనా తప్పు చేయవచ్చు అని తెలపగా, బ్యాంకు దగ్గరికి వెళ్తే మేము ఆల్రెడీ లిస్ట్ మొత్తం పంపించినం, మా దగ్గర ఏమీ లేవు ఏవో ఆఫీస్‌లో తెలుసుకోండి అని సమాధానం చెబుతున్నారు. హెల్ప్ డెస్క్ వారికి ఫోన్ చేస్తే వాళ్ళు కూడా ఎటువంటి సమాధానం తెలపడం లేదు. అసలు రుణమాఫీ ఎందుకు రావడంలేదో ఎవరూ చెప్పడం లేదు.

అందరికీ రుణమాఫీ అందజేయాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సుందర మౌలేస్వర రెడ్డి



అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందజేయాలి. రైతులను ఇబ్బంది పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పథకం అమలు చేయాలి. రుణమాఫీ కాక చాలామంది రైతులు బ్యాంక్‌ల చుట్టూ, మండల వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. సకాలంలో సమస్యలు సవరించి రైతులను ఆదుకోవాలి.

రేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు తప్పిదాలతోనే సమస్యలు: మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస గౌడ్



కొంత మంది రైతులకి రేషన్ కార్డు, ఆధార్ అనుసంధానం, ఆధార్ తప్పుల వల్ల, ఇంకొందరికి బ్యాంకు సమస్యల వల్ల రుణమాఫీ ప్రక్రియ పూర్తి కాలేదు. ఎవరైతే రుణమాఫీకి అర్హులు ఉన్నారో వారి దగ్గర నుండి ధరఖాస్తు తీసుకుంటున్నాము. అదే విధంగా మండలంలో ఎంతమంది రైతులు వ్యవసాయ రుణాలను తీసుకున్నారో సరైన సమాచారం లేదు. కేవలం ప్రభుత్వం రెండు విడతలుగా పంపించిన రైతుల లిస్ట్ మాత్రమే ఉంది.



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేకపోయినా స్థానిక బీజేపీ ఎంపీలు నోరు మెదపలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసిన బీజేపీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీయడంతో పాటు నిధులు కోసం ఒత్తిడి పెంచాలని సూచించారు. రాష్ట్రంలో దేశవ్యాప్తంగా పెరుగుతున్న మతతత్వ బీజేపీ ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు చెబితే ఉపయోగం లేదని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా హామీలు అమలు చేయాలని, ఖరీఫ్ సీజన్‌కు ఎటువంటి షరతులు లేకుండా రైతు భరోసా పెట్టుబడి ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె .వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, చినపొంగు నరసయ్య, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, పంగా వెంకటి పాల్గొన్నారు.

తొలిమెట్టులోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జీవితానికి తొలిమెట్టు పదవతరగతి నుండి మొదలవుతుందని జీవిత లక్ష్యాన్ని అప్పుడే ఎంచుకొని దానికనుగుణంగా నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని గిరినగర్‌లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, హనుమాన్ నగర్లో గల గవర్నమెంట్ హైస్కూల్ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా గిరినగర్‌లోని పట్టణ ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఓపి రిజిస్టర్లు పరిశీలించి, వచ్చిన ప్రతి పేషెంట్కు అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారా సుష్మాను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను జాగ్రత్తగా పరిశీలించి మందులు అందజేయాలని తెలిపారు. అక్కడ నుండి హనుమాన్ నగర్‌లో గల గవర్నమెంట్ హైస్కూల్‌ను సందర్శించారు. స్టాఫ్ రూమ్‌లో గల అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించి పాఠశాలలోని అన్ని గదులను పరిశీలించారు. 9వ తరగతిలో జరుగుతున్న డ్రాయింగ్ క్లాసులు నందు కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించారు. అక్కడనుండి 10వ తరగతి గదిని పరిశీలించారు. పదవ తరగతి నుండే జీవితానికి తొలిమెట్టు మొదలవుతుందని ఇక్కడే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై ఎథిపతి రావు, టీచర్ ఎండి గౌస్ ,మెడికల్ ఆఫీసర్ శివప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ సుష్మ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలుకు ఉద్యమించాలి



నవతెలంగాణ-మఠంపల్లి

కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కోసం గిరిజనులు ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా మహాసభలు మండల కేంద్రంలో ఎం.బాలు నాయక్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆర్ శ్రీరాంనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములన్నిటికీ హక్కు పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న పోడు భూములను ఎప్పటిలోగా పంపిణీ చేస్తారో చెప్పటం లేదన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య వీరభద్రం, సహాయకార్యదర్శి ఎం రావినాయక్, సినియర్ నాయకులు భూక్యా పాండునాయక్, వెంకటేశ్వర్లు బానోత్ రాజు, స్వామి నాయక్, బానోత్ వినోద్, సుమన్, గోపి, ప్రజాసంఘాల నాయకులు పల్లెపు వెంకట్ రెడ్డి, వట్టెపు సైదులు, శీలం శ్రీను, హుస్సేన్, జగన్మోహన్‌రెడ్డి, రన్‌మియా పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ



- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మానవ సేవే మాధవ సేవని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. రాంరెడ్డి వరూధిని దేవి జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కంటి పరీక్షలు చేయించుకుని ఆపరేషన్ అవసరమైన వాళ్ళు ఎటువంటి ఖర్చు లేకుండా కంటి ఆపరేషన్లు చేస్తామని మండలంలోని ప్రతి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి, పోతు భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, సముద్రాల రాంబాబు, గార్లపాటి స్వర్ణ, నల్లపు రామ్మూర్తి, కత్తి రవీందర్, రాంబాబు, చింతం వెంకటేశ్వర్లు, ఒగ్గు వెంకన్న, మల్లేపల్లి వీరభద్రం, దొంగరి సోమేశ్వరరావు, కొండేటి బిక్షంరెడ్డి, వెంకన్న, ముత్తినేని శ్రీను, వెంకట్ రెడ్డి, సునీల్, నవీన్, శ్యామ్సన్, దామోదర్ రెడ్డి, శ్రీనివాసు, చెరుకు ఉపేందర్, బండి రామకృష్ణారెడ్డి, జూకూరి గాంధీ పాల్గొన్నారు.

'బస్ డిపో నిర్మాణం చేపట్టాలి'



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం తక్షణమే చేపట్టాలని బుధవారం తిరుమలగిరిలో జరిగిన అఖిలపక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు తీర్మాణం చేశారు. గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, వ్యాపారస్తులు పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం కడెం లింగయ్య మిగతా వక్తలు మాట్లాడారు. తిరుమలగిరి వ్యాపార కేంద్రంగా దినదినం అభివృద్ధి చెందుతూ వివిధ మండలాలు జిల్లాల నుండి రోజుకు కొన్ని వేల మంది తిరుమలగిరి కేంద్రముకు ప్రయాణం చేస్తూ ఉంటారన్నారు. అలాగే బస్టాండ్ నిర్మాణం కోసం ఆదివారం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని తిరుమలగిరి హైస్కూల్ రాగలరని మనవి చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మూల అశోక రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందుకూరి సోమయ్య, వేల్పుల లింగయ్య యాదవ్, కందుకూరి ప్రవీణ్, కొండ సోమయ్య, మూల రవీందర్ రెడ్డి, దీన్ దయాలు, నలుగురి రమేష్, పోరెల్ల లక్ష్మయ్య, శీను పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులకు గడువు కేటాయించాలి

నవతెలంగాణ-చిలుకూరు

నూతన ప్రజాపాలన దరఖాస్తులకు నిర్ణీత గడువు ప్రకటించాలని చిలుకూరు మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తులు చేయని వారికోసం మరోసారి అవకాశం కల్పించాలని నూతన లబ్ధిదారులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై ఎంపీడీవో గిరిబాబుకు విన్నవించగా.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అవకాశంఇస్తే స్వీకరిస్తామని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే మరోసారి నూతన ప్రజాపాలన దరఖాస్తులకు అవకాశం కల్పించాలని కోరారు.

ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-తుంగతుర్తి

రెండవ విడత రుణమాఫీ రూ.1.50 లక్షల వరకు మాఫీ చేయడంతో బుధవారం మండల కేంద్రంలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్నదాతలు, వ్యవసాయ కూలీలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చిత్రపటాలను నాటు వేసే క్రమంలో పొలంలో నిలిపి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 3600 చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండగడుపుల నవీన్, ఎల్లయ్య, బొంకూరి బిక్షం, సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెపాక సుమన్,బొంకూరి రంజిత్, మరికంటి అశోక్,రైతు కూలీలు తడకమల్ల నరసమ్మ, తడకమల్ల సంధ్య, బొంకూరి జయమ్మ, పద్మ, అనిత, సుజాత, సునీత, లక్ష్మమ్మ సోమలక్ష్మి పాల్గొన్నారు .

రైతాంగాన్ని మోసం చేసిన బడ్జెట్

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య



నవతెలంగాణ-కోదాదరూరల్

పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసిందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో వామపక్ష, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి అనంతరం బడ్జెట్ ప్రతులను దహనంచేసి మాట్లాడారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుందని, రైతు కు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలని, కేంద్ర ప్రభుత్వం మోసపూరిత వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోలేదన్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు కూడా సిద్ధం కావడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఐ ఎఫ్ టు యు జిల్లా సహాయ కార్యదర్శి ఒక్కవంతుల నరసింహారావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, సిఐటియు నాయకులు దాసరి శ్రీనివాస్, మొక్క వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండాలని వినతి



నవతెలంగాణ-తిరుమలగిరి

ఒకే కుటుంబంలోని ఓట్లన్ని ఒకే కాలనీలోని ఇంటి నెంబర్ క్రమ సంఖ్య ఆధారంగా ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోని ఓట్లర జాబితా సవరణ చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంగళవారం తిరుమలగిరి మండల పరిషత్తు అధికారి మారయ్యకి తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొరేళ్ల విప్లవ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల గుర్తులు కాకుండా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసే స్వతంత్ర గుర్తులను, వివిధ వార్డ్ లలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారానికి ఇబ్బందులు తలెత్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఆయా వార్డ్ సమస్యల పరిష్కారం కోసం ఏ ఒక్క వార్డ్ సభ్యులు బాధ్యత తీసుకోకపోవడం వలన, గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డులో సమస్యల పరిష్కారం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ఉంటుందన్నారు. రానున్న సర్పంచ్ ఎన్నికల సందర్భంగా విడుదల చేయనున్న ఓట్లర్ల జాబితాలో ఒకే కుటుంబలోని ఓట్లు ఒకే వార్డ్ లో, ఒకే ఇంటి నెంబర్ వరుస గల కాలనీ ఓట్లు ఒకే వార్డ్ లో వచ్చేలా చర్యలు తీసుకోని ఓట్లర్ల జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా వివిధ వార్డ్ లలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచారం సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం నాయకులు బొడ్డు రమేష్ రసమల్ల సంతోష్ , నాగరాజు పాల్గొన్నారు.



కేంద్రం బడ్జెట్ ప్రతులు దహనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం పట్టణంలోని ఇందిరా సెంటర్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను దహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల వ్యవసాయానికి రైతులకు కార్మికులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. రైతులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివాక్షత మానుకోవాలన్నారు లేనట్లయితే దేశంలో ఉన్న రైతు సంఘాలు అన్ని పార్టీల మద్దతును కూడగట్టుకొని ప్రభుత్వంపై పోరాటం చేయాల్సి వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎల్లావుల రాములు దేవరం మల్లేశ్వరి గోవిందు దొంతగాని సత్యనారాయణ పోనుగుపాటి వాసుదేవరావు రమేష్ నరసయ్య శ్రీనివాస్ ఉమా రమేష్ పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

రెడ్డి సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిటెక్ విద్యార్థని పన్నాల మహాలక్ష్మికి రూ.50వేల విలువ చేసే ల్యాప్ టాప్‌ను బుధవారం స్థానిక వైట్ హౌజ్‌లో ఆయన అందజేసి మాట్లాడారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద రెడ్డి విద్యార్థులకు వారి చదువులకు ఉపయోగపడేలా చేయూతనివ్వడం ఆనందంగా ఉందన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ నిరుపేదలైన విద్యార్థులకు తమ సంఘం ఆధ్వర్యంలో ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, సెక్రటరీ చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి, దండ వెంకట్ రెడ్డి, నూకల రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొండేటి విజయ పాల్ రెడ్డి, ఈసీ మెంబర్లు గుత్త సోమిరెడ్డి, సూరం అనిల్ రెడ్డి, నారాయణరెడ్డి, వెంకట రామ్ రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి మౌనికకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం సోమారం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ నజిరుద్దీన్ పాముకుంట గ్రామానికి బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో మల్లగూడెం గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మౌనిక సోమారం గ్రామపంచాయతీ కార్యదర్శిగా బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు మౌనికకు చిరుసత్కారం చేసి స్వాగతం పలికారు.అనంతరం బదిలీపై వెళ్తున్న నజిరుద్దీన్‌కు వీడ్కోలు పలుపుతూ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మక్కపల్లి కార్యదర్శి. స్వర్ణ,ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మ కంటి మణెమ్మ, కారోబార్ మార్క బాల్ రాజు,సిబ్బంది న్యలపోగుల సిద్దులు,జంగ బాలయ్య,జంగ యాదగిరి, జంగ నరేష్, శారద, లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చేనేత రంగాన్ని, కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



రాష్ట్ర ప్రభుత్వం చేనేతరంగాన్ని, కార్మికులను ఆదుకోవడంతో పాటు చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో నాసిరకం చీరలను మహిళలకు ఇచ్చారని సిరిసిల్ల, పోచంపల్లి చేనేత కార్మికుల పొట్ట కొట్టేటట్టు బతుకమ్మ చీరలు తీసేసి వారికి అన్యాయం చేయాలని చూస్తుందని విమర్శించారు. బతుకమ్మ చీరలు రద్దు చేయడం వల్ల వేల మంది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై పునరాలోచించి కార్మికులకు ఉపాధి కల్పించి యధావిధిగా బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని కోరారు.

'ఇస్మాయిల్ సేవలు మరువలేనివి'

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో కీలకంగా పనిచేసే సీపీఐ(ఎం) నాయకులుగా ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భువనగిరి పట్టణ కేంద్రంలో కీలకమైన వ్యక్తిగా పనిచేసి పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే వ్యక్తి ఇస్మాయిల్ అని,ఆయన సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సంగు నరేందర్, పట్టణ కార్యదర్శి మాయకృష్ణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఇస్మాయిల్ మొదటి వర్ధంతి నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణకేంద్రంలో అడ్వకేట్‌గా,సీపీఐ(ఎం) నాయకులుగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ న్యాయవాద వృత్తిలో తనదైన శైలిలో పేద ప్రజలకు సేవలు అందిస్తూ పార్టీకి,ప్రజాసంఘానికి సేవ చేయడంలో ముందున్నారని తెలిపారు.ఆయన మరణం సీపీఐ(ఎం)కు తీరనిలోటన్నారు.ఇస్మాయిల్ ఆశయాల సాధన కోసం నేటి యువత ప్రజాఉద్యమాల్లో ముందుండి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఆ పార్టీ సీనియర్ నాయకులు గద్దె నర్సింహ, ఎదునూరి మల్లేశం,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, ఎంఎ ఇక్బాల్, ఎస్‌కె.లతీఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతలశివ, ఈర్ల రాహుల్, ఆదినారాయణ, శంకర్, విజయ్‌కుమార్, హరినాథ్, ఓవల్ దాస్ అంజయ్య, ఏ శ్రీనివాస్, చీర్క బుచ్చిరెడ్డి, ఎండి సలీం, ఎస్‌కె.రియాజ్, తరుణ్, సాజిద్ పాల్గొన్నారు.



రైతు రుణమాఫీ హర్షణీయం

నవతెలంగాణ-బొమ్మలరామారం



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ,2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తుండడం హర్షణీయమని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులను రాజుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమన్నారు. రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రామిడి శ్రవణ్ ప్రసాద్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బోగారంపేట మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నేలుట్లవెంకటేష్, కస్తుల నాగరాజు, ప్రశాంత్‌కుమార్, వెంకటేష్‌గౌడ్, ముదుగుల కుమార్, ప్రేమ్‌రెడ్డి, గోపికృష్ణ, మహేష్ పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు బ్యాంకుల నుండి తక్కువవడ్డీకి రుణాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చిరువ్యాపారులకు బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి 1500 మందికి రుణాలు ఇప్పించనున్నట్టు చౌటుప్పల్ మున్సిపల్‌చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వీధి వ్యాపారులు, మహిళా సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులకు ఇందిర మహిళా శక్తి పథకం కింద వ్యక్తిగత సభ్యురాలికి, సంఘంలోని ఐదుగురు లేదా ఆరుగురికి కలిపి వ్యాపారం పెట్టేందుకు బ్యాంకు నుండి రుణాలు ఇప్పించనున్నట్టు తెలిపారు. వారు సొంతంగా వ్యాపారం చేసుకునేందుకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అన్ని పథకాలు వర్తించేందుకు కావాల్సిన ఫ్యామిలీ ప్రొఫైల్ సర్వే చేయించినందుకు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్‌నాయక్, వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, మేనేజర్ లింగయ్య, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ బి.కవిత, రీసోర్స్ పర్సన్స్, మహిళా సంఘం సభ్యురాళ్లు పాల్గొన్నారు.



పీహెచ్‌సీ డాక్టర్‌గా వంశీకృష్ణ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం



మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా పనిచేసిన విలియం కేరి బదిలీపై వెళ్లగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గా వంశీకృష్ణ బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో వచ్చే ప్రజల మెరుగైన వైద్యం అందించడానికి, ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.2012 నుంచి 2014 సమయంలో మండలంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతూ మండల ప్రజలకు డాక్టర్ వంశీకృష్ణ అందించిన మెరుగైన వైద్య సేవలను ప్రజలు గుర్తు చేసుకుని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళితే మెరుగైన వైద్యం అందుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

ఘనంగా సీత్లా భవాని పండుగ

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లి మండలం నాగాయపల్లి తండాలో బుధవారం సీత్లా భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం గిరిజనులు మాట్లాడుతూ.. సీత్లా భవాని పండుగను ప్రతి ఏటా బంజారాలు జరుపుకునే పండుగ అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,పాడి పశువులుఆరోగ్యంగా ఉండాలని, అమ్మవారికి నైవేద్యం సమర్పించి సీత్లా భవాని పండుగను నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు, గిరిజన తండావాసులు పాల్గొన్నారు.

ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మల రామారం మండలం మల్యాల గ్రామ శివారులోని ఓ మామిడి తోటలో బొమ్మలరామారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కొమ్ము చంద్రశేఖర్(13) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి స్వస్థలం ఆంధ్రప్రదేశ్ గుటూరు జిల్లా రెంటిచింతలకు చెందిన వ్యక్తి. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ప్రకటించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా చేయాలని, పట్టణంలోని పెద్దవాగు పై నూతన బిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని అఖిల భారత రైతు పోలీస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.ఆలేరు మండల కేంద్రంలో బుధవారం దశాబ్దకాలంగా ఉద్యమిస్తున్నా పాలకులు స్పందించడం లేదన్నారు.కొత్తగా గెలిచిన ఆలేరు ఎంఎల్ఏ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రితో మాట్లాడి అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయించాలని కోరుతూ ఏఐకేఎంఎస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు వైఎస్ఎస్‌గార్డెన్స్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు,సైదాపురం అసెంబ్లీ ఎన్నికల సభలలో అధికారంలోకి రాగానే ఆలేరు రెవిన్యూ డివిజన్‌గా ప్రకటిస్తానని హామి ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నప్పటికీ ఆలేరు రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయకపోవవడంతో ఆలేరు ప్రాంత ప్రజలు అసహనానికి గురవుతున్నారని వివరించారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సదస్సుకు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా,డివిజన్ నాయకులు బేజాడికుమార్, చిరబోయిన రాజయ్య, పద్మ సుదర్శన్, ఆర్.సీత,ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం,సభ్యులు చెక్క వెంకటేష్, ఎం.డీ.సలీం, పుర్మెండ్ల బాబు, బేతి కృష్ణహరి, బింగి నర్సింహులు,బాంబే రవి, బర్మ బాబు, పద్మ శశిరేఖ, తమ్మడి మాధవి, కొమ్మిడి లత, కర్రె పాండరి, రాఘవరెడ్డి, చిరబోయిన కొమురయ్య పాల్గొన్నారు.

అన్ని పార్టీలకు అస్త్రం అందించిన ఆలేరు ఎమ్మెల్యే

- ఉద్యోగుల బదిలీలపై అసెంబ్లీలో మాట్లాడడం అవసరమా అంటూ కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఆలేరు ఎమ్మెల్యే అంటేనే సాధారణ వ్యక్తి అందరికి అందుబాటులో ఉంటారు.ఎవరు ఏ పని చెప్పినా చేస్తారనే అనే పేరు ఉంది.ఆ పేరే ఇప్పుడు ఆయనకు ఇబ్బంది తెచ్చిందా అనే ప్రశ్న ఉత్పనమవుతుంది.రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయం యాదగిరిగుట్ట ఉద్యోగులు తమ బదిలీలు ఆపాలని కోరడం ఆయన కూడా నాకు విన్నవించారని దేవాలయాల అభివృద్ధి కోసం అసెంబ్లీలో చర్చ సందర్భంగా బదిలీలపై మాట్లాడడం ఇప్పుడు గుట్టతో పాటు ఆలేరు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది.ఒక్క మాటతోని పార్టీలకు అస్త్రం అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడిన ఒక్క మాట నియోజకవర్గంలోని అన్ని పార్టీలకు అస్త్రం ఇచ్చినట్లైంది.ఇప్పటివరకు ఆలేర్ అభివృద్ధిపై దృష్టి పెట్టి తన పని తాను చేసుకుపోతున్న వ్యక్తిగా ఉన్న బీర్లకు ఉద్యోగులపై ప్రేమ ఎందుకని వారి బదిలీలు ఆపండంటూ అసెంబ్లీలో మాట్లాడంపై బీఆర్ఎస్,బీజేపీ, సీపీఐతో పాటు కాంగ్రెస్‌లోనే ఆయనకు అనుకూలంగా ఉండే కింది స్థాయి నాయకులు ప్రశ్నిస్తున్నారు.బడ్జెట్ చర్చ సందర్భంగా దేవాలయాల పద్దుపై ఎమ్మెల్యే అద్భుతంగా మాట్లాడారని, అందులో ఆలేరు మేజర్ సమస్యలపై గళం విప్పారని చర్చించుకున్న ప్రజలు చివరిగా మాట్లాడిన ఉద్యోగస్తుల బదిలీ ఆపాలని చర్చించడంతో అన్ని మాటలు బూడిదలో పోసిన పన్నీరైందని ఆయన అభిమానులు, ఇతర,సొంత పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బదిలీలు అంటే భయం ఎందుకు.. దేవస్థానం ఉద్యోగులు బదిలీలు అంటే ఎందుకు భయపడుతున్నారనేది ఎవరికి అందని ప్రశ్నగా మిగిలింది.ఉద్యోగులుగా చేరారంటేనే బదిలీలు సర్వసాధారణమని అందరికి తెలిసిందే. కానీ యాదగిరిగుట్ట దేవస్థానం ఉద్యోగులు అందరూ (దాదాపు 80శాతం)కారుణ్య నియమకాలతో ఉద్యోగం పొందడం గుట్ట దేవుని పేరుతో కొంతమంది దందాలు చేయడం లాంటివి ఇక్కడ నుండి బదిలీ కావడానికి ఇష్టపడడం లేదని తెలుస్తోంది.అలా అని అందరూ ఉద్యోగులు పైరవీలు చేస్తారంటే మంచి ఉద్యోగులు కూడా ఉన్నారని వారు బదిలీలపై సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది.కానీ పైరవీకారులే ఇక్కడ నుండి కదిలేదే లేదని సామ దాన దండోపాయలతో విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.ఆ పైరవీతోనే స్థానిక ఎమ్మెల్యేకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని చర్చ పట్టణంలో సాగుతుంది.

ఎమ్మెల్యేను బదనాం చేసేందుకు కుట్ర

సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరిశ్రీధర్



దేవస్థానంలోని కొంతమంది ఉద్యోగులు బదిలీపై వెళ్లకుండా ఇక్కడే తిష్ట వేయాలని చూడడం విడ్డూరం .ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం. బదిలీల విషయంలో ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం ఉండదు.అయినా మానవతాదృష్టితో ఆయన మాట్లాడారు. ప్రజలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ఫైనల్.బీసీ నాయ కుడైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను బదనాం చేసేందుకు కొంతమంది ఉద్యోగులు ప్రయత్నం చేస్తున్నారు.

తమది రైతు ప్రభుత్వం

- మూసీప్రక్షాళనకు విధులు కేటాయించడం అభినందనీయం
- బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితులకు రూ.200 కోట్లు కేటాయించాలి
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రూ.1.50లక్షలలోపు రుణమాఫీ చేసిందని, ఆగస్టు 15లోపు రూ.2 లక్షల లోపు రుణాలను రుణమాఫీ పూర్తి చేసి రైతుల పక్షాన రైతు ప్రభుత్వంగా పని చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం శాసనసభలో రైతు రుణమాఫీ పై,మూసీ ప్రక్షాళనపై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు..గత బీ ఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు ఏమి చేయలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడమే కాకుండా మూసీప్రక్షాళన కోసం మొదటి విడతగా రూ.1500 కోట్లు కేటాయించిందన్నారు.గతంలో 20, 30 ఏండ్ల కింద మూసీనీటిని సాగునీటి అవసరాలే కాకుండా తాగునీటిగా ఉపయోగించే వారన్నారు.హైదరాబాద్ జలకాలుష్యంతో పాటుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో పోచంపల్లి మండల కేంద్రంలో పరిశ్రమలు ట్యాంకర్ల ద్వారా కలుషిత నీటిని మూసీ నదిలో కలపడం వల్ల మూసీ విషతుల్యమవుతుందని తెలిపారు.అనేక పార్టీలు, సంఘాలు మూసీనది కాలుష్యంపై మాట్లాడుతున్నాయని, సీపీఐ(ఎం) సుందరయ్య భవన్‌లో మూసీ ప్రక్షాళనపై సమావేశం నిర్వహించిందని తెలిపారు.కాలుష్య కారక పరిశ్రమల నుంచి వెలువడే రసాయనాలను శుద్ధిచేసి నీటిలోకి విడుదల చేసిన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బునాదిగాని కాలువ ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బొల్లెపల్లి కాలువల వెడల్పుకోసం నిధులు కేటాయించాలని, 60 వేల ఎకరాలకు సాగు నీరందే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బస్వాపురం రిజర్వాయర్ ముఖ్యమైందని, బసవపురం రిజర్వాయర్‌ను గతంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సందర్శించినప్పుడు ఆయనతో కలిసి 40 కిలోమీటర్లు పాదయాత్ర చేశామని గుర్తు చేశారు.బస్వాపురం నిర్వాసితుల సమస్యలు ఉపముఖ్యమంత్రికి తెలుసుని, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.200 కోట్లు కేటాయించాలని కోరారు.

కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు డిమాండ్ చేశారు.బుధవారం పోచంపల్లి మండలంలోని ఆయా కంపెనీలలో పనిచేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.రాష్ట్రంలో అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఏండ్ల తరబడిగా కనీస వేతనాలు లేకుండా కార్మిక చట్టాలు అమలు కాకుండా సౌకర్యాలు అమలు కాకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాటాలు చేసే సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న పరిస్థితి ఉందన్నారు.నేడు అధికారకంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికులకు పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల జీవోను అమలు చేస్తామని, కార్మిక చట్టాలను అమలు చేస్తామని, అన్ని రంగాల కార్మికుల సంక్షేమాన్ని కోసం బడ్జెట్ కేటాయిస్తామని, సామాజిక భద్రత, ఈఎస్ఐ,పీఎఫ్, ఇన్సూరెన్స్ కల్పిస్తామని అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు.అంగన్వాడీ,ఆశా, గ్రామపంచాయతీ, మున్సిపల్,మధ్యాహ్న భోజనం, కంపెనీలలో పనిచేసే కార్మికులకు సమస్యలను గాలికొదిలిందని విమర్శించారు.కార్మికులు ఆందోళనలు చేపడితే ప్రభుత్వం పోలీసులతో అణిచివేయాలని చూస్తున్నారే తప్ప కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండలకన్వీనర్ మంచాలమధు, కార్మికులు బాలయ్య, రవీందర్,నరేష్,సత్తయ్య, శ్రీను,మల్లయ్య, చారి, నర్సింహ, బాలరాజు పాల్గొన్నారు.



రైతులు తిరిగి పంటరుణాలు పొందడానికి సిద్ధం కావాలి

- పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి, ఎన్డీసీసీ బ్యాంకు ద్వారా పంట రుణాలు తిరిగి పొందడానికి రుణమాఫీ పొందిన రైతు రైతు సిద్ధం కావాలని, సహకార సంఘం, ఎన్డీసీసీ బ్యాంకు సేవలను సద్వినిగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎన్డీసీసీ బ్యాంకు బ్రాంచి మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రామన్నపేట పరిధిలో 720 మంది రైతులు రుణమాఫీకి అర్హత పొందినవారు 720 మంది ఉన్నారన్నారు.వీరికి సంబంధించిన నాలుగు కోట్లా 20 లక్షల రూపాయల రుణమాఫీ జాబితాను జిల్లా కేంద్ర సహకార సంఘం కార్యాలయానికి పంపించమన్నారు. మొదటి విడతగా రూ.లక్ష లోపు రుణమాఫీలో 166 మందికి 84 లక్షల రూపాయలు రుణమాఫీ వచ్చిందని, రెండో విడతగాను 128 మందికి ఒక కోటి17 లక్షల రూపాయలు రుణమాఫీ వచ్చిందన్నారు. రుణమాఫీ పొందిన రైతులు అందరు తిరిగి రుణాలు తీసుకొనుటకు 1బీ, పహాణీ లేటెస్ట్ ఈసీ, పాస్పోర్ట్ సైజ్ ఫొటో, రెవెన్యూ స్టాంప్‌లు తీసుకుని వచ్చి స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని సీఈఓకు అందజేయాలని సూచించారు. గతంలో సంఘం ద్వారా ఒక లక్ష రుణం మాత్రమే ఇచ్చే సదుపాయం కలదని, కానీ నేడు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సూచనలతో లక్ష రూపాయల లిమిట్‌ను రూ.1.50 లక్షలకు పెంచారన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట రుణాలతో పాటు పాడి గేదెల పెంపకం, మేకల పెంపకం, కోళ్ల పెంపకం, పండ్ల తోటల పెంపకానికి రుణం ఇవ్వనున్నామన్నారు. రైతులకు వారి వ్యవసాయ భూమి తనకాపై గృహం నిర్మాణం రుణం, రైతుల పిల్లలు ఉన్నత చదువుల కొరకు వ్యవసాయ భూమిపై ఎడ్యుకేషన్ లోన్ అన్ని డాక్యుమెంట్లు సమకూర్చిన పది నిమిషాలలో రూ. 20 లక్షల వరకు రుణం ఇస్తామన్నారు.

పంతంగిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని పంతంగి గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ శివకోటి హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆపార్టీ మండలనాయకులు చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య మాట్లాడారు. పంతంగి గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో పది రోజుల కిందపోరుబాట కార్యక్రమం నిర్వహించి స్థానిక సమస్యలను వెలికి తీసి ఆ సమస్యలపై గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించామన్నారు.అర్హులైన వారికి పించన్లు ఇవ్వాలని,పెండింగ్‌లో ఉన్న సీసీరోడ్లను పూర్తి చేయాలని,అదేవిధంగా అండర్‌డ్రయినేజీలను పూర్తి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, మహిళా కార్యదర్శి చీరిక.అలివేలు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజు పెరియర్, సీపీఐ(ఎం) నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి,కడగంచి రాజేష్,బోయ మారయ్య,అణగంటి బొందయ్య,నేరేడుమహేష్,గుండెపురం మల్లయ్య,నందగిరి వెంకటేష్, డీవైఎఫ్ఐ నాయకులు సుక్క శ్రీకాంత్, బోయ పృథ్వీరాజ్, రొడ్డ శ్రీకాంత్, బోయ సాయి కిరణ్, బర్రె శశిధర్ పాల్గొన్నారు.



తుమ్మలనర్సయ్యకు ఘననివాళి

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని నరసాయగూడెంకు చెందిన మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి,ఆలేరు మాజీ శాసన సభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్, మాజీ ఎంపీపీ నూతి రమేష్, కేసిరెడ్డి దయాకం రెడ్డి, కందాల రామకృష్ణారెడ్డి,తుమ్మల దామోదర్, పాశం సత్తి రెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, సి ఎస్ రెడ్డి, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, వెంకటపాపిరెడ్డి, సామ రాంరెడ్డి, పబ్బు శ్రీనివాస్, పలుసం సతీష్, తుమ్మల సంతోష్, కుతాడి సురేష్,వల్లపు విజయ్,మోతే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సమ్మకు మోకు దెబ్బ సభ్యుల నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంకొలనుపాక గ్రామంలో అనుముల వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నలవాల సోమలింగంగౌడ్, నరసింహులు గౌడ్, మాతృమూర్తి నలవాల లక్ష్మీ నరసమ్మ దశదిన కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కోటగిరి ఉపేందర్ గౌడ్, గడ్డమీది రాజుగౌడ్, బైరి రమేష్ గౌడ్, కుమ్మరిండ్ల బాల నర్సయ్య గౌడ్, దూడల రమేష్ గౌడ్, మాసాపేట నరేందర్ గౌడ్, తాటిపాముల అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవెంకటేశంకు క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-రాజపేట

బీఆర్ఎస్‌పై, పద్మశాలీ నాయకులు కటకం పెద్ద వెంకటేశంపై చేసిన కాంగ్రెస్ నాయకులు బుడిగె పెంటయ్య ఆరోపణలు చేయడం సరికాదని, వెంటనే పెంటయ్య పెద్దవెంకటేశంకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. బుధవారం వారు మండలంలోని రఘునాథపురంలో విలేకర్లతో మాట్లాడారు. రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలని గతంలో సుమారు 425 రోజులు పొట్టిమర్రి వద్ద రిలే నిరాహార దీక్షలు అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టామన్నారు.ఇందులో బీఆర్ఎస్ అధికారంలో ఉండికూడా అన్ని పార్టీల నాయకులతో కలిసి అఖిలపక్షంగా ఏర్పడి దీక్షలు, ధర్నాలు చేపట్టామన్నారు.అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే అఖిలపక్షం తరపున కలిసి వినతిపత్రం ఇచ్చి అసెంబ్లీలో రఘు నాథపురం మండలం గురించి ప్రస్తావించాలని కోరడానికి శనివారం ప్రతిపక్ష నాయకులు సమావేశం నిర్వహించారన్నారు. పలు రకాలుగా మాట్లాడి కాంగ్రెస్ నాయకుడు బూడిగే పెంటయ్య సమావేశానికి వచ్చి ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆపాయింట్‌మెంట్ తీసుకుంటానని చెప్పాడన్నారు. లెటర్ తయారు చేయకపోవడంతో బుధవారం పోదామని చెప్పారన్నారు.ఎందుకు సిద్ధమేనని తాము చెప్పారన్నారు. రాత్రి 9 గంటలకు బూడిగే పెంటయ్య పెద్దవెంకటేశంకు ఫోన్ చేసి ఎమ్మెల్యే అసెంబ్లీ సెషన్స్‌లో బిజీగా ఉన్నారని, అసెంబ్లీ సమావేశాల తరువాత కలవమన్నాడని చెప్పారన్నారు. కానీ సోమవారం బూడిగే పెంటయ్య ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి పెద్ద వెంకటేశంను విమర్శించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొండంరాజు, గుర్రం సిద్ధిరాములు, పల్లెసంతోష్, కటకం పెద్ద వెంకటేశం, పల్లె ప్రవీణ్, రామిండ్ల నరేందర్ నల్ల అశోక్, బోగ రాజు,కటకం వెంకటేష్, కటకంస్వామి,డీలర్ పోచయ్య, చెన్న నర్సింగరావు, కలకుంట్ల కొమురయ్య, కటకం నాగభూషణ్, సీసా శ్రీను, బొద్దుల వెంకటేష్, బత్తిని బలరాం, పరుశరామ్, కుమ్మరి ప్రభాకర్, కృష్ణ పృథ్వి, విష్ణు, పాండు, వెంకటేష్, కర్నాకర్, కనకరాజు, సిద్ధిరాములు పాల్గొన్నారు.



రక్తదానమంటే ప్రాణదానమే

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

రక్తదానం అంటే ప్రాణదానమేనని ప్రిన్సిపల్ సివిల్ జూనియర్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఐలూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి. ఇస్మాయిల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఆపదలో ఉన్నవారికి, తల సేమియా బాధితులకు ప్రాణం పోసేటువంటి రక్తదాన శిబిరానికి వచ్చి రక్తం ఇచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అంటే ఇస్మాయిల్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడమేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరినాథ్‌గౌడ్, ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి సీనియర్ న్యాయ వాదులు వంచ దామోదర్‌రెడ్డి,గోరుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పైళ్ల లింగారెడ్డి, శ్రీకాంత్, వారాల నర్సిరెడ్డి, ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, జిల్లా సహాయకార్యదర్శి బొల్లెపల్లి కుమార్, చింతల రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ సురకంటి జంగారెడ్డి,మహిళా న్యాయవాదులు హరిప్రియ, రజిని, పాల్గొన్నారు.



నామానాయక్ తండాలో వైద్యశిబిరం

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని పసునూరు ఉప ఆరోగ్య కేంద్రం పరిధిలోని నామానాయక్ తండాలో బుధవారం నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తరుణ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి ప్రజలకు సీజనల్ వ్యాధులు, జ్వరాలు రాకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వరం సర్వే నిర్వహించారు. అదే విధంగా టీబీ, పోలియో ఇతర రోగులను కలిసి వాళ్లని పరిశీలించి వైద్య సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, గ్రామ కార్యదర్శి షేక్ నజీరా, సిహెచ్ఓ ఏకనాదం, పసునూరు ఉప ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ దువ్వా నవీన్, ఏఎన్ఎం పార్వతి, ఆశ వర్కర్లు పద్మ, చెన్నమ్మ, అంజమ్మ అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు అన్నదాన వితరణ

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణం రామగిరిలోని పీడబ్ల్యూడీ హాస్టల్‌లో బుధవారం మధ్యాహ్నం లయన్స్ క్లబ్ నల్లగొండ చాలెంజర్స్ ఆధ్వ ర్యంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని లయన్ ఎంజేఎఫ్, చార్టర్ ప్రెసిడెంట్ వనంకిషన్ సమక్షంలో వికలాంగ విద్యార్థులకు అన్నదానం కార్యక్రమం నిర్వహి ంచారు.ఈ కార్యక్ర మంలో ఆ క్లబ్ లయన్ తర్నోజు భీష్మాచార్య, సెక్రెటరీ సూదిరెడ్డివెంకట్‌రెడ్డి, ట్రెజరర్ కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, హాస్టల్ వార్డెన్ వెంకట్‌రెడ్డి, సిబ్బంది, వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు మేలుకోసమే రుణమాఫీ

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చే రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తెచ్చిందని కలెక్టర్ హనుమంత్ కె.జెండగే తెలిపారు బుధవారం పోచంపల్లిలో కెనరా బ్యాంకు అధికారులతో.రైతు రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల గురించి అడిగి తెలుసుకున్నారు.బ్యాంకర్లు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ రైతులకు మేలు జరిగే విధంగా బ్యాంకర్లు వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు రుణమాఫీ పంపుతున్న రైతుల వివరాలతో పాటు అందరి రైతులకు రుణమాఫీ అయితుందా అనే వివరాలు తోపాటు రుణమాఫీ సంబంధించిన అర్హులైన రైతులు ఏ



విధంగా డబ్బులు చెల్లిస్తున్నారు రెన్యువల్ ఎలా చేస్తున్నారు తోపాటు అకౌంట్ చేంజ్ తో రైతులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి ఏ విధంగా పరిష్కరిస్తున్నారని అంశాలపై కలెక్టర్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు.అనంతరం మార్కండేయ నగరలో అమ్మ ఆదర్శ పాఠశాలలను సందర్శించారు పనుల పురోగతి నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు వసతి మైనర్ రిపేర్లు టాయిలెట్స్ పనులు విద్యుత్ పనులను పరిశీలించారు.వాటర్ ట్యాంక్‌ను పతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేస్తుండాలని ఆదేశించారు మునిసిపాలిటీలో సీజనుల వ్యాధుల పట్ల దోమల నివారణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, పారిశుధ్య చర్యలు పక్కగా నిర్వహించాలని ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, మున్సిపల్ ఏఈ శ్రీరాములు, వ్యవసాయ అధికారి ఎజాస్ అలీఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్వేత,శిరీష,బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు రోడ్డును పూర్తిచేసి డ్రెయినేజీ కాల్వను నిర్మించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్‌లో సర్వీసు రోడ్డును పూర్తిచేసి డ్రయినేజీ కాల్వను నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా డిమాండ్ చేశారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డు పద్మశాలి కాలనీలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహించి, సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి కాలనీ ఏరియాలో మురికికాల్వలు పూర్తిగా నిర్వీర్యమ య్యాయన్నారు. సర్వీసు రోడ్డు, డ్రయినేజీ నిర్మించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలోని సమస్యలను అనేకసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యులు బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, ఎర్ర ఊషయ్య, తొర్పునూరి మల్లేశ్, దాసరి ప్రకాశ్, నల్ల రమేశ్, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గజం భవానీ, పాండు, దొడ్ల రమేశ్, ఆండాలు, లలిత, నోముల లక్ష్మమ్మ, వాణి, గర్దాసు భారతమ్మ, వీరయ్య, పద్మ, హేమలత పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటవస్తువులు పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు పొంది విభిన్న పాత్రాభినయ కళాకారుడు, రచయిత డా పెండెం కృష్ణ కుమార్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దేశ నాయకుల చిత్రపటాలు, ఆటవస్తువులు, ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ దాత పెండెం కృష్ణకుమార్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి క్రీడా సామాగ్రిని, దేశభక్తిని పెంపొందించడానికి దేశ నాయకుల పటాలను, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల పటాలను, పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులను అందించడం జరిగింది. ప్రస్తుత భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు పొందిన వ్యక్తి పాఠశాలను సందర్శించడం విద్యార్థులలో ఎంతో స్ఫూర్తిని నింపిందని, అది వారి భవిష్యత్తుకు ఒక మార్గ దర్శకంగా నిలుస్తుందని ,ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు వారి కృషి ఎంతో ప్రశంసదాయకమని, మెడికల్ రంగంలో వారు అందిస్తున్న సేవలు, అన్న దానాలు పేదలకు ఆపన్న హస్తంగా నిలుస్తుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కే సుదర్శన్ రెడ్డి, జె. చంద్రశేఖర్, టి అన్నపూర్ణ చారి, ఎస్. దుర్గాప్రసాద్‌రెడ్డి, కె. మల్లారెడ్డి, ఎస్. శిరీష, మల్లీశ్వరి, యాదమ్మ, రాఘవేంద్రస్వామి, రామ నరసయ్య రమేష్, శ్రీదేవి,కె. శోభ పాల్గొన్నారు.

'కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి'

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామపం చాయతీ ఉద్యోగి ఆడేపు కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల్ల గణపతిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆడెపు కిష్టయ్య మృతి చెందారు. కాగా బుధవారం ఆయన సీఐటీయూ ఆధ్వర్యంలో సందర్శించారు. పూలమాలలేసి నివాళులర్పించారు. రెండునిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం మాట్లాడారు. కిష్టయ్య మృతి గ్రామ పంచాయతీ కార్మిక వర్గానికి తీరనిలోటన్నారు. అతని కుటుంబంలో ఒకరికి



ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. మృతుడు 18 సంవత్సరాల నుండి ఉమ్మడి గ్రామపంచాయతీ చాడలో ప్రస్తుతం ముత్తిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో వాటర్‌మెన్‌గా ప్రజలకు సేవలందించారన్నారు. జీపీ కార్మికులకు గత ప్రభుత్వం సీఐటీయూ పోరాట ఫలితంగా అంత్యక్రియల ఖర్చులకు రూ.10వేలు ప్రకటించిందన్నారు.కానీ ఈ డబ్బులు సరిపోవని రూ.30వేలకు పెంచాలని కోరారు. సహజ మరణానికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కూడా కల్పించి ందన్నారు. ఈ కార్యక్రమంలో .రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, కొల్లూరు ఆంజ నేయులు, సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు గ్రామప ంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, మండల ఇన్‌చార్జి అధ్యక్షులు గోసంగి పరమేష్, కోశాధికారి భోగారం వీరస్వామి, మారబోయిన అశోక్, ఆడెపు ఇస్తారి, కాసగల్ల రవి, గిరిబోయిన పెద్దులు, మామిడి రాములు, ఆడెపు శ్రీధర్, గంధ మల్ల భాగ్య, ఆడేపు నరేష్, గజ్జెల్లి జాంగిర్, వేముల విట్టల్ లావణ్య, చిట్టిగల రజిత, వంగపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

నేర రహిత సమాజ స్థాపనకు ముందుకు రావాలి

- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



ప్రతి విద్యార్థి నేరరహిత సమాజ స్థాపన కోసం ముందుకు రావాలని వన్ టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్డు నందుగల డాన్‌బోస్కో స్కూల్లో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులకు గంజాయి మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని, వారికి నచ్చిన రంగంలో ఎదగాలని, ముఖ్యంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే మన చుట్టూ జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను జాగ్రత్తగా గమనిస్తూ, అలాగే సమాజంలో ఉన్న చట్టాల పట్ల అవగాహన కలిగిఉండాలన్నారు. ఎస్సై శంకర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల పట్ల విద్యార్థులు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులకు ఇబ్బందులు కలిగించే విధంగా వారి చర్యలు ఉండకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్, పోలీస్ సిబ్బంది జానీ పాషా, మహమూద్, సత్యనారాయణ, ఇంద్రారెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ బాలశౌర్య రెడ్డి, ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే రాజన్న లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలన్నదే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన గుండెబోయిన శ్రీరాములు కొన్ని నెలల క్రితం అనారోగ్యానికి గురికాగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంపు కార్యాలయంలో లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సమాన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తుందని తెలిపారు. హామీల అమలుకు నిదర్శనం రైతుల రుణమాఫీనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంక శంకర్, కొంక చంద్రయ్య, పగిల్ల శ్రీరాములు, గౌరీశంకర్, స్వామి, పరమేష్, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు ప్రాంతానికి గంధమల్ల రిజర్వాయర్ ద్వారా సాగు, తాగునీరు అందించాలని, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గొల్ల కురుమలకే ఇవ్వాలని మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ బుధవారం ఆయన నివాసంలో కలిసి గొంగడితో సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల పక్షాన గొంతెత్తి మాట్లాడే నాయకునికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జేఏసీ నాయకులు గొరిగె మల్లేష్, రేవు కృష్ణయ్య, చౌదర్పల్లి పర్వతాలు, కొంగల పాండు, ఎమ్మె మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జులై నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో తమ సమస్యల పట్ల ధర్నాలు, నిరసనలు తెలుపుకునేందుకు కూడా అవకాశం లేదని అన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకునే వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు వెనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, విశ్రాంత డీఈవో హనుమారెడ్డి, అమృతరెడ్డి, మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, పొట్ట జగన్మోహన్, విద్యాసాగర్, రఘు వరప్రసాద్, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఎస్ఐగా ఎన్.ధర్మా

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల ఎస్ఐగా ఎన్.ధర్మా బుధవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆయన చిట్యాలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యక్రమాలు జరిగినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-పెద్దవూర



తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. బుధవారం తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మండలం లోని చలకుర్తి సెక్టార్ కుంకుడు చెట్టు తండా అంగన్వాడీ కేంద్రం-2లో తల్లి పాల వారోత్సవాల గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈసం దర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రసవం జరిగిన జరిగిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శారద, నారాయణమ్మ, యాదమ్మ, నీలా, లక్ష్మమ్మ, ప్రియాంక, శాంత, రమణ, అంజమ్మ, వాణి, ప్రమీల, అన సూర్య, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : దామరచర్ల ప్రాజెక్టు ఆగ మోత్కూర్ సెక్టార్ లో గల పాములపాడు అంగన్‌వాడీ కేంద్రంలో బుధశారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ చంద్రకళ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రజిని, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దేవస్థానం ఉద్యోగుల బదిలీలు ఆపొద్దు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



దేవస్థానం ఉద్యోగులు బదిలీలను ఆపోద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు.బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకముందు దేవస్థానం ఉద్యోగులను బదిలీ చేయాలని కోరిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇప్పుడు ఉద్యోగుల బదిలీలు ఆపాలని అసెంబ్లీలో మాట్లాడడం సరికాదన్నారు. ఉద్యోగాలు బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. దేవస్థానంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ఆరోపించారని వాటిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. బిడ్జిని తక్షణం తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. తాము ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నామని,ప్రభుత్వానికి అన్ని రకాల సూచనలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలపై కచ్చితంగా నిల దీస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెంకృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి శ్రీధర్,మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్ ,సహాయకార్యదర్శి పేరబోయిన మహేందర్, నాయకులు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారి, ఆరె పుష్ప, మునుకుంట్ల నరసమ్మ పాల్గొన్నారు.

చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బుధవారం జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో సామాజిక ఆరోగ్య అధికారి దూంకుంట చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం నిర్వహించారు.ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు హాజరై చంద్రశేఖర్‌కు పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో అపాయింట్‌మెంట్ ఇచ్చిన రోజే రిటైర్మెంట్ రోజు కూడా తెలుస్తుందని తెలిపారు. ఈ మధ్య కాలంలో ప్రజలకు సరైన సేవా కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజల్లో చంద్రశేఖర్ జీవితకాలం గుర్తుంటారని తెలిపారు.చంద్రశేఖర్ ఉద్యోగ జీవితంలో నిజాయతీగా ఉద్యోగానికి సకాలంలో వచ్చి పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎల్.యశోద, డాక్టర్ సుమన్‌కల్యాణ్, డాక్టర్ కాటంరాజు, డాక్టర్ పరిపూర్ణ, డాక్టర్ జయలక్ష్మి డాక్టర్ అలివేలు, డాక్టర్ జ్యోతి, శ్రీవాణి, వసంతకుమారి, అశోక్, బస్వరాజ్, మహేశ్, శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

దళితులు చైతన్యవంతులు కావాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట



దళితులు చదువును ఆయుధంగా చేసుకొని చైతన్య వం తులు కావాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ కోరారు. పౌర హక్కుల దినో త్సవాన్ని పురస్కరి ంచుకొని బుధ వారం స్థానిక 16వ వార్డులో కౌన్సిలర్ సలిగంటి సరిత వీరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మనుషులంతా ఒక్కటే అనే భావన ప్రతి ఒక్కరిలో ఉంటే సమాజంలో ఎవరి పట్ల ఎలాంటి వివక్షా ఉండదని పేర్కొన్నారు. నిమ్న జాతులో పుట్టి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న అంబేద్కర్ జాతికి గొప్ప సందేశాన్ని అందించాలని రాజ్యాంగాన్ని రచించా డన్నారు. దళితులు చదువు ను ఆయుధంగా చేసుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ ఇందిరా, మానస, మెప్మా సీఈవో ఉమా, వార్డ్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, వార్డు పార్టీ నాయకులు హనుమంతు, రవీందర్,వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

టై, బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఆధ్వర్యంలో టై ,బెల్టులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతి పాఠశాలలో మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. 8, 9 ,10 తరగతులు చదువుతున్న 250 మంది విద్యార్థులకు రూ.30 వేల విలువ గల టైలు, బెల్టులు, జామెట్రీ బాక్స్‌లు, రెండు కుట్టు మిషన్లను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ కే వి. ప్రసాద్, రీజనల్ మేనేజర్ ఆమంచి రామలింగం, జోనల్ వైస్ చైర్మెన్ చిలుకూరి రామలింగం, ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ పుల్లారావు ,నిమ్మల పిచ్చయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట



ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెడరేషన్ సూర్యాపేట అధ్యక్షులు కంచుగట్ల నర్సింహా అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో చలో హైదరాబాద్ ర్యాలీని ప్రాంభించి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్‌లో పని చేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే విధంగా హెచ్ఆర్ఎ, సిపి లను వర్తింప చేయాలని కోరారు. నేరుగా మార్కెట్ ఆఫీస్ నుండి ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలన్నారు. మార్కెట్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రమణయ్య, గౌరవ అధ్యక్షులు వెంకన్న, కోశాధికారి నామ సై దులు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చంద్ర శేఖర్,విజయ్, హుస్సేన్, రమేష్, రాములు, సైదులు, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఎంత ఉత్తములైనా బదిలీ తప్పదు'

నవతెలంగాణ-మోతె



ఎంత ఉత్తమములైన బదిలీ తప్పదు ఎంత ఉత్తమములైన బదిలీ తప్పదని మాజీ జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్వస్తిక్ ఫంక్షన్ హాల్‌లో ఎంపీడీవో హరి సింగ్‌కు సూపరింటెంట్ వెంకటాచారికి ఐదుగురు కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నగేష్ వ్యవసాయ అధికారిని అరుణ మిషన్ భగీరథ ఏఈ మణికంఠ మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పానుగోటి నరసింహారావు బానోతు ఉమా వెంకన్న తండు యాదమ్మ మల్సూరు గుండాల గంగులు ఎల్లయ్య సామ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

'ఆదివాసిల్లో అరుణ కిరణం లింగన్న'

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆదివాసి గుడిసెల్లో ఉదయించిన అరుణ కిరణం లింగన్న అని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. బుధవారం పట్టణంలోని లాల్ బంగ్లాలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పూనెం లింగన్న 5 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. సమాజ మార్పుకై సాగే పోరాటాలలో నేను సైతం అంటూ ప్రతిఘటన పోరుబాటలో కదిలిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, విజయ్, మైసయ్య, రవితేజ, నరసింహారావు, కొండలు, ఖాసిం, రామారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మద్యపానంపై కఠిన చర్యలు

నవతెలంగాణ-మునగాల

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాత్రి వేళ్ళలో రోడ్లపై హల్చల్ చేస్తే చర్యలు తప్పవన్నారు. డయల్ 100 ద్వారా తమకు సమాచా రం ఇవ్వాలని కోరారు.

ఉపాధ్యాయురాలిపై సస్పెన్షన్‌ను రద్దుచేయాలి

నవతెలంగాణ-మోతె

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ హైస్కూల్లో ఆంగ్లం బోధిస్తున్న శిరీషపై విధించిన అక్రమ సస్పెన్షన్ రద్దుచేసి వెంటనేవిధుల్లో తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ డిటిఎఫ్ మండల నాయకులు ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారిని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణను ఉల్లంఘించి వికృత ఆకారాల జుట్టు రకరకాల వేషధారణలో పాఠశాలకు వస్తున్నారని, అనేకసార్లు విద్యార్థులను హెచ్చరించినా.. తల్లిదండ్రులు తెలియజేసినప్పటికీ మార్పు లేని పరిస్థితులలో క్రమశిక్షణలో భాగంగా విద్యార్థుల జుట్టు కత్తిరించే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు సిహెచ్ సింహాద్రి కే బస్వర్లాల్ డి నరేందర్ వెంకన్న ఏక లక్ష్మి కళమ్మ అనురాధ సరస్వతి నాగయ్య ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-మద్దిరాల

అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోనీ అంగన్వాడీ ఉద్యోగులు వివిధ సంఘాల నుండి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసిలోకి చేరారు. ఈ సందర్భంగా మేకల శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతామహాలక్ష్మిలు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ నూతన కమిటీని అధ్యక్షులుగా ఏ సరస్వతి ప్రధాన కార్యాదర్శిగా బి మంజుల ఉపాధ్యక్షులుగా ఎస్ విజయలక్ష్మి మాధవి శ్రీవాణి, సహాయ కార్యదర్శిలుగా టీ అరుణ నిర్మల కోశాధికారిగా ఎస్కే షాహిదా గౌరవ అధ్యక్షురాలుగా గురువోజు రమ ఎన్నికయ్యారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-వేములపల్లి

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును వ్యసనాల బారినపడి పాడు చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి కుటుంబానికి, చదువుతున్న విద్యా సంస్థలకు మంచి పేరు తేవాలన్నారు .ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను వాస్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్, మండల కార్యదర్శి పుట్ట సంపత్, ప్రిన్సిపల్స్ ఆజాద్ అలీ ఖాన్ ,శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సిపాయి, శివముని ,రాము ,సోమేశ్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికను ఆక్రమణల నుంచి కాపాడాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విశ్వబ్రాహ్మణుల కులస్తుల కోసం కేటాయించిన శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసి వ్యవసాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తక్షణమే స్పందించి స్మశాన వాటిక కబ్జాకు గురికాకుండా కాపాడాలని అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కులస్తులు బుధవారం సంతకలతో కూడిన వినతిపత్రం రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ కు బుధవారం అందజేసి మాట్లాడారు. వ్యవసాయం చేసేందుకు గ్రామానికి చెందిన వాడకోప్పల రామలింగం ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సదరు వ్యక్తి 2009లో సైతం ఇదే తరహాలో స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా అప్పటి ఎమ్మార్వో కు ఫిర్యాదు చేయడంతో వారు హెచ్చరికలు జారీ చేయడంతో తన ప్రయత్నం మానుకున్నాడని తిరిగి మరల స్థలాన్ని ఆక్రమించాడని తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-నకిరేకల్

పద్మశాలి, చేనేత కార్మిక సమస్యల గురించి అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి బుధవారం నకిరేకల్ మెయిన్ సెంటర్లో చేనేత సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు చిలుకూరి లక్ష్మీనరసయ్య, గోలి పద్మ, గంజి ఎల్లయ్య, చిలుకూరి సుధాకర్, జెల్లా లక్ష్మీనారాయణ, పెండెం గణేష్, చిలుకూరి అనంతరాములు, మూడుదుడ్ల శ్రీను , చిట్టిప్రోలు యాదగిరి పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య పండుగ తీజ్..



- గిరిజనుల సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువుటద్దం
- ప్రభుత్వం అధికారిక పండుగగా గుర్తించాలి

నవతెలంగాణ-పెద్దవూర

గిరిజన తండాలలో అవివాహిత ఆడపిల్లలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ తీజ్. కాలం మారుతున్నా లంబాడీలు మాత్రం తమ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. మండలంలో 8 పంచాయతీలలో 20 ఆవాస తండాలున్నాయి. ప్రతి తండాలో తీజ్ పండుగలో కఠోర నియమాలతో జరుకోవడం ఆనవాయితీ. ప్రతి శ్రావణమాసం లో తొమ్మిదిరోజుల పాటు జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజుల అమ్మాయిలకు కఠిన నియమాలు ఉంటాయి ఉప్పు, కారం లేని భోజనం తినాలి. అత్యంత పవిత్రంగా ఉండాలి. తండా నుంచి బయటకు వెళ్లకూడదు. మాంసం నిషేధం. బావి నుంచి నీటిని తెచ్చే బిందెను నేలపై పెట్టకుండా నేరుగా పందిరిపై నీరు పోయాల్సిందే. నృత్యాలు చేసినంత సేపు బిందెను నెత్తిపై పెట్టుకొని నిలబడాల్సిందే. యేటా ఆగస్టు రెండో వారం శ్రావణ మాసంలో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుతారు.

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు

తీజ్ పండుగలో డప్పుల మోతలు, కేరింతలు, ఆటపాటలు, నృత్యాలు, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనుబంధాలు, బావామరదళ్ల అల్లరి చేష్టలు ఉంటాయి. ఈ పండుగ 'బతుకమ్మ'ను పోలి ఉంటుంది. గోధుమ మొక్కలను ఎనిమిది రోజులపాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ఉత్సవాలను పెళ్లి కాని ఆడపిల్లలే నిర్వహిస్తారు. వీరికి తండా పెద్దలు, సోదరులు సహకరిస్తారు. వర్షాకాలం ఎర్రని ఆరుద్ర పురుగు వచ్చే సమయానికి పండుగ జరుపుతారు. గోధుమ మొలకలను 'తీజ్' గా పిలుస్తారు. బతుకమ్మను పూలతో అలంకరించినట్లే గోధుమలను నానబెట్టి తీజ్ మొలకలను పూజించడం ఆనవాయితీ.

తొమ్మిది రోజుల పాటు సాంప్రదాయరీతిలో..

వరి నాట్లు వేయడం పూర్తి కాగానే ఆగస్టు నుంచి ప్రతి తండాలో ఈ పండుగను జరువుకుంటారు. తండా పెద్ద అనుమతి తీసుకొని తొమ్మిది రోజులుజరువు కుంటారు.ఆడపిల్లలు పండుగకు సన్నాహాలు చేసుకుంటారు. ఇంటింటికీ వెళ్లి పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. విరాళాలు సేకరిస్తారు. అంగడికి వెళ్లి గోధుమలు, శనగలు, ఇతర సామగ్రి తెచ్చుకుంటారు. గోధుమలను నానబెట్టడానికి దుస్సేరు తీగలతో బుట్టలను అల్లుతారు. పుట్ట మట్టిని తెచ్చి అందులో మేక ఎరువు కలుపుతారు. మెదట తండా నాయకుడి చేత ఎరువు కలిపి మట్టిని పోయించి గోధుమలను చల్లిస్తారు. తండాలో పాడి పంటలు పచ్చగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, సీత్లా మేరమా మాతతో పాటు, తిరుపతి బాలాజీ, హాథీరాం బాలాజీ, వేములవాడ రాజన్న, తుల్జా భవానీని కొలుస్తారు. తండాలను ఒక్కొక్క దేవత ఒక్కొక్క రకంగా కాపాడుతుందని నమ్ముతారు.

చివరి తొమ్మి దవ రోజున..

తొమ్మిది రోజులు బుట్టలో నీళ్ల పోస్తారు. గోధుమలను నానబెట్టాక రేగు ముళ్లు గుచ్చుతారు. ఈ సమయంలో వరసకు బావ అయ్యేవారు వాటిని కదిలిస్తారు. అయినా ఆడపిల్లలు సహనంతో ఉంటారు. గోధుమలు మంచిగా మొలకెత్తితే పంటలు బాగా పండుతాయని తండా పెద్దలు భావిస్తారు. ఏడో రోజు 'ఢమోళి' జరుపుతారు. చుర్మోను (రొట్టెలను బెల్లంతో కలిపి చేసే ముద్ద) మేరామా భవానికి సమర్పిస్తారు. తీజ్ వద్ద ఆటపాటలతో ఆనందంగా గడుపుతారు.

ప్రభుత్వం అధికారిక పండుగగా గుర్తించాలి..

ఎనిమిదో రోజున మట్టితో చేసిన ఆరాధ్య దేవతల ప్రతిరూపాలను పూజించి వాటికి పెళ్లి చేస్తారు. తమను డోక్రీలుగా ఊహించుకొని, పెళ్లి అయితే పుట్టిల్లు వదిలివెళ్లాల్సి వస్తుందని ఏడుస్తారు. సోదరులు ఓదార్చుతారు. తొమ్మిదో రోజున తీజ్ నిమజ్జనానికి బంధుమిత్రులను ఆహ్వానించి వేడుకలు జరుపుతారు. తండా నాయక్ బుట్టలను ఆడపిల్లలకు అందిస్తారు. అన్నదమ్ములు బుట్టనెత్తుకున్న ఆడపిల్లల ఆశీర్వాదం తీసుకుంటారు. (ఇది రాఖీ పండుగను పోలి ఉంటుంది). తరువాత నిమజ్జనానికి బయలుదేరుతారు. ఇది అద్భుత సన్నివేశం.ఇంత గొప్పగా జరుపుకునే సీత్లా భవాని, తీజ్‌ను ప్రభుత్వం అధికారిక పండుగలుగా ప్రకటించాలని లంబాడీలు కోరుతున్నారు.

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు



- ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఏడు వరకు నిర్వహణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్స వాలునిర్వహించనున్నట్లు జిల్లా మహిళా సంక్షేమ అధికార యంత్రాంగం సమయతమవుతుంది.

నాలుగు ప్రాజెక్ట్ పరిధిలో 901 కేంద్రాలు

ఆగస్టు 1 నుంచి తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమవు తాయి. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం. అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి.పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయి.అందుకే తల్లిపాలను అమృతంతో పోలుస్తారు. గురువారం నుంచి 8వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వణపై సమావేశం నిర్వహించారు.తల్లిపాల విష్టతను తెలిపే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సీడీపీవోలు సూపర్‌వైజర్లుకు ఆదేశించారు.

తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు....

తల్లిపాల ప్రాధాన్యాన్ని వివరిస్తారు. పిల్లల ఎదుగుదలపై అవగాహన కల్పిస్తారు.7 నుంచి 9 నెలల గర్భిణుల ఇండ్లకు వెళ్లి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తారు.బాలింతలు, గర్భిణులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు పుస్తకంలో వివరాలు నమోదు చేస్తారు. ఆరు నెలల్లోపు చిన్నారులకు తల్లిపాలు అందుతున్నాయా? లేదా? అని తెలుసుకుంటారు.అంగన్ వాడీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి 7 నుంచి 24 నెలల పిల్లలకు తల్లిపాలతోపాటు అదనంగా ఆహారం ఇవ్వాలని సూచిస్తారు.సమతుల ఆహారం తయారీపై అవగాహన కల్పిస్తారు. బిడ్డకు సరిపడా పాలు ఉండాలంటే గర్భంతో ఉన్నప్పుడే తల్లి పౌష్టికాహారం తీసుకోవాలి. ప్రోటీన్లు ఉండే పాలు, చేపలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. దీనివల్ల బిడ్డకు సరిపడా పాలు పుష్కలంగా లభిస్తాయి. ఈనెల 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి. ఏడు రోజులపాటు తల్లి ఆవశ్యతకపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తాం. అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వివరిస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించనున్నారు.

మిర్యాలగూడ:మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ఈ నెల ఒకటి నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సీడీపీఓ ఆర్.మమత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్,లు అంగన్వాడీ టీచర్లు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించి, లక్ష్యాలు, థీమ్ తో సహా తల్లి పాలివ్వడాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మొదటగా టీచర్స్ ఎన్‌హెచ్‌టీఎస్ పోషన్ ట్రాకర్ నుండి అంగన్వాడీ కేంద్రాల వారీగా పిల్లల జాబితాను సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా టీచర్లు గర్భిణీలకు, బాలింతలకు శిశువు జన్మించిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని, 6 నెలల లోపు శిశువులకు కేవలం తల్లిపాలు ఖచ్చితంగా అందించాలని పేర్కొన్నారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్ లను డాక్టర్లు, నర్సులు, ఏఎన్ఎం లు, ఆశావర్కర్లతో సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

ఏం చేయకున్నా అన్ని నేనే చేశానని చిరుమర్తి ప్రగల్భాలు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్

నవతెలంగాణ-రామన్నపేట



మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు రామన్నపేట కోర్టు మంజూరు విషయంలో ఎలాంటి పాత్ర లేకున్నా అన్ని నేనే చేశానని ప్రగల్భాలు తప్ప చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్ విమర్శించారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు.రామనపేటలో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని ఏనాడు కూడా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హైకోర్టుకు విజ్ఞప్తి చేయలేదన్నారు.ఆయన హయాంలో రామన్నపేట మండలం అభివృద్ధికి నోచుకోలేదని, సమీక్షలు, ప్రణాళికలు లేకుండానే మండల కేంద్రంలోని రోడ్డు వెడల్పు చేపట్టారని, అది అత్యంత అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. ఆయన అసమర్థ పనుల వల్ల పట్టణ ప్రజలు, వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పద్ధతి ప్రకారం జరగకుండా నాసిరకంగా పనులు జరిగాయని ఆయన ఆరోపించారు. సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయకపోవడంతో పలు వాహనదారులు గాయాల పాలైన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సెంటర్ లైటింగ్ ఏర్పాటు కోసం, అస్తవ్యస్త రోడ్డు నిర్మాణం సరి చేయడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపారని, వెంటనే నిధులు మంజూరు కానున్నాయని, త్వరలో లైటింగ్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తప్పుడు జీవో తెచ్చారే తప్ప ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు కాలేదని ఆయన తెలిపారు. చిరుమర్తి లింగయ్య ఎన్నికల ముందు ప్రజలను, వివిధ కుల సంఘాల నాయకులను మభ్యపెట్టి కమిటీ హాల్ నిర్మాణాలకు శిలాఫలకాల వేశారే తప్ప నిధులు మంజూరు చేయించలేకపోయారని ఆయన ఆరోపించారు. ఏరియా ఆసుపత్రి 50 పడకలకే పరిమితమైందని ఆయన హయాంలో 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేస్తున్నట్టు శిలాఫలకం వేశారే తప్ప పనులు శూన్యమన్నారు. సబ్ కోర్టు ఏర్పాటు ఉత్తర్వులు ఈనెల 20న వచ్చిందని విలేకరులకు ఉత్తర్వు కాపీలను అందజేశారు. రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ అవుతున్న సందర్భంలో ప్రతిపక్షం పార్టీ భరించలేక విమర్శలు చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమిరుద్దీన్, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు, జెల్లా వెంకటేశం, ఎండి అక్రమ్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు మోటే రమేష్, కునూరు కృష్ణగౌడ్, వనం బిక్షపతి, సాల్వేర్ లింగం, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్, ఎండి అజార్, లెంకల ప్రవీణ్, పల్లపు రవి, గోదాసు శ్రీను, గురుకు శివ, రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాన్ని ఎదిరించి ధర్నాను జయప్రదం చేసిన కార్మికులకు ధన్యవాదాలు

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ వారి సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదు ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు స్వచ్ఛందంగా తరలి వెళ్ళిన విజయవంతం చేసినందుకు కార్మికులందరికీ సీఐటీయూ జిల్లా కోశాధికారి ధన్యవాదాలు తెలిపారు. వేలాది మంది కార్మికులు ఈ ధర్నాలో పాల్గొని తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తరలి వెళ్లారు.ఈ ప్రభుత్వమైనా మా సమస్యలు పరిష్కరిస్తారని కొండంత ఆశతో వెళుతున్న కార్మికులు, కార్మిక సంఘం నాయకులపై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగించిందన్నారు.ఇండ్లలో ఉన్న నాయకుల్ని అర్ధరాత్రి ధర్నాకు ముందు రోజు అరెస్టు చేశారన్నారు.గత ప్రభుత్వము కార్మికుల పోరాటాలను అణచివేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు.గత ప్రభుత్వ విధానాలనే ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడానికి అనుమతి ఇవ్వలేదన్నారు. ఏ ప్రభుత్వమైన ప్రజాస్వామ్యాన్నిప్రజల హక్కులను కాలరాస్తుందా ఆ ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మారయ్య,మండల కన్వీనర్ రాచకొండ కృష్ణ, ఉపాధ్యక్షులు పనికర్ల యాదయ్య,కడ్తాల శంకరయ్య, నెల్లికట్టు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా న్యాయస్థానము AT: మిర్యాలగూడ
M.V.O.P.NO.07 OF 2019

మధ్యన:
రావిరాల భిక్షం ....దరఖాస్తుదారు
మరియు
యండి.శంషు @ శంషుద్దీన్ మరియు ఇతరులు ....ప్రతివాదులు

To,
R-4- నస్రీన్ భర్త లేట్ అన్వర్ పాషా అలియాస్ మున్వర్,వయస్సు:41 సం॥లు, వృత్తి: గృహిణి.
R-5- షేక్ ముష్షారఫ్ తండ్రి లేట్ అన్వర్ పాషా @ మున్వర్,వయస్సు:17 సం॥లు
R-6- పిరుదోష్ D/o.లేట్ షేక్ అన్వర్‌పాషా @ మున్వర్,వయస్సు:15 సం॥లు.
(R-5 మరియు R-6 ఇద్దరు మైనర్లు అయినందున వీరికి సంరక్షురాలిగా వీరి తల్లిగారైన నస్రీన్ కొనసాగుదురు)

షేక్ అన్వర్ పాషా అలియాస్ మున్వర్ (R-2) మృతి చెందినందున అతని వారసులైన మిమ్మల్ని ఇట్టి కేసులో ప్రతివాదులుగా R-4 to R-6) గా చేర్చనైనది.

అందరి నివాసం: నిడమనూరు గ్రామం మరియు మండలం నల్లగొండ జిల్లా.

ఇందుమూలముగా ప్రతివాదులుగా (R4 to R6) చేర్చబడిన మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో రెండవ ప్రతివాది అయిన షేక్ అన్వర్‌పాషా @ మున్వర్ AP10V1485 నెం.గల డిసిఎం డ్రైవర్‌గా పనిచేస్తూ తేది:19.04.2010న తన వాహానాన్ని అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి దరఖాస్తుదారుడు అయిన రావిరాల భిక్షంకు ఢీ కొట్టగా అతను గాయపడ్డాడు. దీనికి గాను అతను నష్టపరిహారం కోసం డిసిఎం యజమాని పైన, డ్రైవర్ అన్వర్ పాషా పైన మరియు శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ పైన పై కోర్టులో కేసు దాఖలు చేశాడు. ఇట్టి కేసులో రెండవ ప్రతివాది అయిన షేక్ అన్వర్‌పాషా @ మున్వర్ చనిపోయినందున అతని వారసులుగా మిమ్ములను (R4 to R6) ప్రతివాదులుగా చేర్చబడనైనది. ప్రతివాదులుగా చేర్చబడిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు సమన్లు పంపినను అవి మీకు అందలేదు. మీ హాజరు కోసం తేది:06.08.2024 న వాయిదా ఉన్నది. కావున ఈ నోటీసును కోర్టు సమన్లుగా బావించి తేది: 06.08.2024 న ఉ॥ 10.30 ని॥లకు స్వయంగా మీరు గాని, మీ తరపు న్యాయవాది గాని పై కోర్టులో హాజరుకాగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
యం.సి.కోటిరెడ్డి
జిల్లేపల్లి శ్రీనివాస్
న్యాయవాదులు, మిర్యాలగూడ.
సెల్: 9849653303.

స్థలం: మిర్యాలగూడ
తేది:31.07.2024.

PUBLIC NOTICE

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా! ఇట్టి నోటీసు నా క్లయింట్ అయిన బెలిదె సాయిప్రసాద్ తండ్రి బెలిదె శ్రీనివాస్, వయస్సు: 28 సం॥లు, వృత్తి: ఇంజనీరు, నివాసము: ప్రొద్దుటూరు గ్రామము, వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా గారి తరపునఇచ్చుచున్నాను.

నా క్లయింట్ బెలిదె సాయిప్రసాద్ గణేష్ నగర్ కాలనీ,వలిగొండ గ్రామములో మరియు మండలంలో సర్వే నెం.16/అ లో ప్లాట్ నెం.86లో 151 చ॥ గజముల స్థలమునకు మా క్లయింట్ బెలిదె సాయిప్రసాద్ యజమాని. ఇట్టి ప్లాటు బెలిదె సాయిప్రసాద్‌కు Release Deed (విడుదల పత్రం) తేది: 28.10.2023 (డాక్యుమెంట్ నెం.2874/2023), రామన్నపేట S.R.O. ద్వారా సంక్రమించినది.

తేది:18.07.2024 నాడు మా క్లయింట్ ఇట్టి ప్లాటుకు లింకు దస్తావేజులు అనగా 1) సేల్‌డీడ్, తేది:29.01.2001 (డాక్యుమెంట్ నెం.62/2001) S.R.O. రామన్నపేట ఇట్టి దస్తావేజు ఆర్.షెట్టయ్య, బీమిడి మహేందర్ రెడ్డికి వ్రాయించి ఇచ్చినది మరియు 2. సేల్‌డీడ్ తేది:05.01.2008, (డాక్యుమెంట్ నెం.18/2008) S.R.O. రామన్నపేట. ఇట్టి దస్తావేజు బి.మహేందర్‌రెడ్డి, 1. వి. నర్సింహ్మ మరియు సి.హెచ్.రాజేశ్వర్ గారల కు అమ్మినది. మా క్లయింట్ వలిగొండ నుండి నల్లగొండ బస్సు ప్రయాణంలో పొగొట్టుకున్నాడు.

ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా! పైన పేర్కొనిన రెండు దస్తావేజులు ఎవ్వరికైనా దొరికినచో నాకు కాని, నా క్లయింట్‌కు అయినా బెలిదె సాయిప్రసాద్ గారికి అప్పగించగలరని ప్రార్థన.

అక్కినేపల్లి సంపత్‌కుమార్
అడ్వకేట్ & నోటరీ
ఫోన్:242124,
సెల్:9849209858.

తేది:31.07.2024
భువనగిరి.

మహారాజశ్రీ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టు సూర్యాపేట గారి సమక్షంలో
A.S.No.14 OF 2024

Between:
మట్టపల్లి యలమంచయ్య మరియు ఇతరులు ....అప్పిలెంట్స్
మరియు
1. తోట రామలింగయ్య (మరణించినారు)
2. యర్నేని సత్యఆదిత్య మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్

To,
1.తోట రంగయ్య తండ్రి: లేట్ రామలింగయ్య,వయస్సు:45 సం॥లు, వృత్తి: వ్యవసాయం, నివాసం: గుంపుల తిరుమలగిరి గ్రామము, చివ్వెంల మండలం, సూర్యాపేట జిల్లా. ....రెస్పాండెంట్ నెం.4

నోటీసు

పైన తెలిపిన అప్పీల్ దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీకు ముట్టక తిరిగి వాపసు వచ్చుచున్నవి. కావున పై దావా తేది:08.08.2024 న మీ హాజరు నిమిత్తం ఉన్నది. కావున మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ పై వాయిదాకు పై కోర్టులో హాజరుకాగలరు. ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షములో అప్పీలు దావా తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
గ్రంధి వెంకటేశ్వర్లు బి.ఎ.,ఎల్.ఎల్.బి.
గడ్డల శ్రీనివాస్
న్యాయవాదులు,సూర్యాపేట.
సెల్: 9440574136.

ప్రతి నెల 1 నుండి 15 వరకు విధిగా రేషన్ పంపిణీ చేయాలి



- పీడీఎస్ బియ్యం విక్రయించినా.. కొనుగోలు చేసినా క్రిమినల్ చర్యలు
- రబీ సీఎంఆర్ ను పూర్తి చేయాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

చౌకధర దుకాణ డీలర్లు ప్రతినెల 1 నుండి 15 లోపు తప్పనిసరిగా రేషన్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు.బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో చౌకధర దుకాణాల డీలర్లు, జిల్లా రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.డీలర్లు రేషన్ సరఫరాలో సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఎవరైనా లబ్దిదారుల నుండి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసినా లేదా పిడీస్ రేషన్ విషయంలో అక్రమాలకు పాల్పడిన ఆథరైజేషన్ రద్దు చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు రైస్ మిల్లర్లతో కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) చెల్లింపు పై నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్ణయించిన వ్యవధి ప్రకారం సెప్టెంబర్ చివరినాటికి 2023-24 ఖరీఫ్, అలాగే 2023- 2024 రబి సీఎంఆర్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 2023-24 ఖరీఫ్ కు సంబంధించి సి ఎం ఆర్ 61 శాతం, 2023-24 రబీ 49 శాతం పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, ఎఫ్సిఐ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ షిండే,ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్చార్జీలు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, చౌక ధర దుకాణాల డీలర్లు, జిల్లా రైస్ మిల్లర్లు తదితరులు హాజరయ్యారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వని కేంద్ర బడ్జెట్

- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇచ్చి నిధుల కేటాయింపు జరగలేదని అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మండారి డేవిడ్ కుమార్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద వ్యవసాయ రంగానికి నిధుల్లో కోత పెట్టడాన్ని నిరసిస్తూ కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసిన అనంతరం వారు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ని ప్రవేశపెట్టి దేశ రైతాంగాన్ని వ్యవసాయ కూలీలను విస్మరించింద న్నారు. రుణమాఫీ పేరుతో రైతు భరోసాను నిర్లక్ష్యం చేయవద్దని వెంటనే రైతు భరోసా నిధులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి ప్రజా సంఘాల నాయకులు కునుకుంట్ల సైదులు, ధనియాకుల శ్రీకాంత్, చినపంగి నరసయ్య పాల్గొన్నారు.

పిల్లలమర్రి శివాలయాలకు ఒకే రిజిస్ట్రేషన్ చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

కాకతీయుల కాలంనాటి పిల్లలమర్రి చారిత్రక శివాలయాలను ఒకే రిజిస్ట్రేషన్ చేయాలని 12వ వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుదవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎండోన్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్‌కు గ్రామ ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. దేవాలయాల నిర్మాణం నాటి నుండి నామేశ్వరాలయం, ఎరకేశ్వరా లయం, త్రికుటాలయములలో ఉత్సవాలు కలిపి నిర్వహిస్తున్నామన్నారు. వేర్వేరు రిజిస్ట్రేషన్‌లతో ఉత్సవాలకు ఇబ్బందులతో పాటు గ్రామంలో వర్గ విభేదాలు మొదలయ్యే అవకాశం ఉందన్నారు. ముందుగా ఏసీ మహేంద్ర కుమర్ పదవీ విరమణ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సాదక్, బంగారి శ్రీనివాస్, రాపర్తి మహేష్, కోడి నాగరాజు, చింత సైదులు, చెరుకుపల్లి రమేష్, బుచ్చిరాములు, వల్లాల రోహిత్, చింత నవీన్, సట్టు సాయి, అర్చకులు సంతోష్ శర్మ పాల్గొన్నారు.




బెల్లం స్వాధీనం.. వాహనం సీజ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వెల్లటూరు కాలనీకి చెందిన వీరబాబు తన ఫోర్ వీలర్ టాటా ఇంట్రా వాహనంలో జగ్గయ్యపేట నుండి 120 కేజీల బెల్లం తరలిస్తున్నాడని విషయం తెలుసుకొని దొండపాడు వద్ద బెల్లం స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐనాగార్జున రెడ్డి తెలియజేశారు బెల్లం అమ్మిన జగ్గయ్యపేటకు చెందిన వ్యాపారి సంక వెంకటరావు పై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు ఈ దాడుల్లో సిబ్బంది నాగరాజు రవి రుక్మారెడ్డి నాగయ్య గోపిరెడ్డి సంజయ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మెరుగైన సేవలందిస్తే గుర్తింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ



విధి నిర్వహణలో మెరుగైన సేవలందించే అధికారులకు ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందని విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్య దర్శి మారం శ్రీనివాస్ అన్నారు. బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడలో లైన్ ఇన్‌స్పెక్టర్ కాతోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని పేర్కొన్నారు. తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు. అనంతరం కృష్ణయ్య పద్మ దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు గంజి వెంకన్న, జిల్లా కార్యదర్శి గిరి, సబ్ డివిజన్ ఎడిఈ కోడి రెక్క రవికుమార్ , నిఖిత, డివిజన్ అధ్యక్షులు బచ్చు రామచందర్, డివిజన్ కార్యదర్శి వెంకన్న, టౌన్ టూ ఏఈ వెంకటేశ్వర్లు, యూనియన్ సంఘాల నాయకులు తోట వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరికిషన్ , గంజి పాండు, శివ, సైదులు, ప్రభాకర్ రెడ్డి, సీతారాములు,తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి :గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి మండల పరిధిలోని చిన్న అడిచర్లపల్లి గ్రామ సమీపాన జరిగింది. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం .. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డిఎంకుంటకు చెందిన ఏకుల. రమేష్ (36) టిప్పర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి పది గంటల సమయంలో రమేష్ తన బైక్ పై కొండమల్లేపల్లి నుంచి డిఎంకుంటకు వెళ్తుండగా మార్గమధ్యలో గల చిన్న అడిశర్లపల్లి గ్రామ సమీపాన ఉన్న ఉద్యానవన్న పరిశోధన కేంద్రం వద్దకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో రమేష్ కు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని దేవరకొండ మార్చురీకి తరలించారు. భార్య ఏకుల. లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని. గుర్తుతెలియని వాహనం కోసం ఐడి పార్టీ సిబ్బందితో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-నాగారం

పీడీఎస్‌యూ పీవైఎల్ ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయడానికి వెళుతున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్టు పీడీఎస్‌యూ పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ ముందు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ రాష్ట్ర బడ్జెట్లో 15శాతం ఉండగా నేటి బడ్జెట్లో ఏడు శాతం నిధులు కేటాయించడం హేయమైనా చర్యన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు వేముల గణేష్, వేర్పుల నేపాల్ భయం భాస్కర్ పవను ప్రసాదు స్వామి ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి పనులకోసం వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

అసెంబ్లీ సమావేశంలో తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి పెండింగ్ పనులు పూర్తి చేయాలని తెలియజేసిన శాసనసభ్యులు మందుల సామేలు అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాలని, తిరుమలగిరి మరియు మోత్కూర్ మున్సిపాలిటీలు డెవలప్మెంట్ మరియు పునాది గాని కాలువ ఆసిఫ్ నగర్ కాలువ తాటిపాముల సంబంధించి ఎనిమిది గ్రామాలు రిజర్వాయర్లు ముఖ్యంగా చెక్ డ్యాములు ,రోడ్లు, తిరుమలగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు తుంగతుర్తి లోని 100 పడకల ఆసుపత్రి మరియు మోత్కూర్ రెవెన్యూ డివిజన్ తో పాటు 30 పడకల హాస్పిటల్ మరియు మోత్కూరు బస్టాండ్ నిర్మాణం కొరకై నిధులు సమకూర్చి పూర్తి చేయుటకు సహకరించాలని వినతి పత్రం ద్వారా అందజేసినతుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు.

జాతీయ వినియోగదారుల హక్కుల జిల్లా చైర్మెన్‌గా రమేష్

నవతెలంగాణ-తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా జాతీయ వినియోగదారుల హక్కుల చైర్మన్ గా మండల కేంద్రానికి చెందిన గోపగాని రమేష్ గౌడ్ నియామకం అయ్యారు. ఆయనను బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ సారసత్వ పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎన్సీఆర్పీ జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవీఎల్.నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ నుండి నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని వినియోదారులు వివిధ రకాల వస్తువుల కొనుగోలు సమయంలో ఎలాంటి అన్యాయాలకు గురికాకుండా తగిన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.వినియోగదారులు మోసపోతే కన్స్యూమర్ ప్రొటెక్షన్ రైట్ యాక్ట్ వినియోగించుకొని న్యాయం పొందాలన్నారు.తన నియామకానికి సహకరించిన కన్స్యూమర్ రైట్ కమిషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

శేషభట్టర్ లక్ష్మణమూర్తికి దైవజ్ఞరత్న బిరుదు

శాలిగౌరారం:మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితుడు డాక్టర్ శేషభట్టర్ లక్ష్మణమూర్తి విశిష్ట దైవజ్ఞరత్న బిరుదు అందుకున్నారు.అఖిల భారతీయ బ్రాహ్మణ మహా సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కడప జిల్లా గండి క్షేత్రంలో నాలుగు రోజులు గా అఖిల భారత పంచాంగకర్తల విద్వత్ సభలు నిర్వహించారు. ఈ సభల ముగింపు రోజున డాక్టర్ శేషభట్టర్ లక్ష్మణమూర్తిని సిద్ధాంతి విభాగం లో దైవజ్ఞరత్న బిరుదు తో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. లక్ష్మణమూర్తిని పలువురు అభినందించారు.

ఆత్మీయ అభినందన సభ

నవతెలంగాణ-చిట్యాల

టీఎస్‌పీఆర్‌టీయూలో చేరిన సుంకిరి బిక్షం గౌడ్‌కు బుధవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి,విద్యాధికారి కె .నరసింహ, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ సైదానాయక్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్లో రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు కందాల కృష్ణారెడ్డి అచ్యుయ్య సామ వెంకట్ రెడ్డి అలిపురం శ్రీనివాస్ రెడ్డి అనంతుల రాఘవులు కూసు బాలకృష్ణ పంతం వెంకన్న పంతం సురేష్ ఇరువు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని అప్పులకుప్పగా మార్చిన బీజేపీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

దేశాన్ని బీజేపీ పార్టీ అప్పుల కుప్పగా మార్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం ఎల్లావుల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1947 నుండి 2014 వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు 55 లక్షల కోట్లు అప్పులు చేస్తే 2014 నుండి 2024 వరకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 135 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి ఏఐ టియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ దొంతగాని సత్యనారాయణ కౌలు రైతుల సంఘం నాయకుడు కో ప్పోజు సూర్యనారాయణ ఎల్లావుల రమేష్ జక్కుల శ్రీనివాస్ ఉమా సుందరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా మోర్చా నాయకులను అరెస్టు చేయడం సిగ్గు చేటు

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు విచ్చలవిడిగా జరుగుతుంటే పట్టించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం జరుగుతున్న అఘాయిత్యాలను ఆరా తీయడానికి సిద్ధమైన మహిళా మోర్చా నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా మహిళా విభాగ్ అధ్యక్షురాలు మాధురి చంద్ర అన్నారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా హోంశాఖ మంత్రిని నియమించకపోవడాన్ని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు. ఒకే రోజు ఐదుకు పైగా అత్యాచారాలు జరిగినా నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం మహిళల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న గౌరవం ఎంతో అర్థమవుతుందన్నారు.



కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కార్మిక వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. కేటీపీసి సివిల్ సప్లై కార్మికులు సమస్యల పైన హైదరాబాదు లో ధర్నా కార్యక్రమానికి పోవాల్సిన కార్మికులను బుధవారం పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్ కు తరలించడాన్ని ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె శ్రీను కొరుటూరు శీను, ఉప్పలయ్య, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు అలకుంట్ల రామచందర్ గుండెపోటు తో మృతిచెందడంతో వారి కుటుంబాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, బీజేపీ రాష్ట్ర నాయకులు సీ.ఎన్.రెడ్డి బాధితులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల దయాకర్,బొంత భాస్కర్, శ్రీను, శివరాత్రి వెంకన్న, రవి, పరమేశ, ఎండి పజల్, ఆవుల భిక్షపతి, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని రైతుబంధు భరోసా అని కార్యక్రమాలు ఆర్భాటంగా నిర్వహించి అడ్డమైన కండిషన్లతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.అమలుకు నోచుకోని పథకాలు ప్రజలపై రుద్ది మోసం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, రాష్ట్ర లీగల్‌సెల్ కో కన్వీనర్ విజయభాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, వేముల అశోక్, చందుపట్ల వెంకటేశ్వరరావు, సుర్వి లావణ్య, వై జయంతి, దుర్గపతి లక్ష్మీనారాయణ, కోళ్ల భిక్షపతి, పాదరాజు ఉమా శంకర్‌రావు, పట్నం కపిల్, బెల్లంకొండ ఉపేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణాచారి,రత్నపురం శ్రీశైలం, పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ- చిట్యాల

పట్టణ కేంద్రంలో టిటిడి కళ్యాణ మండపం కోసం 23 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిలో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణం చేస్తుండగా రెవెన్యూ అధికారులు బుధవారం అడ్డుకున్నారు. తెలిసిన వివరాల ప్రకారం భువనగిరి రోడ్డులో కళ్యాణ మండపం నిర్మించుటకు ప్రస్తుత శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొంత మంది వ్యాపారస్తుల నుండి చందాలు వసూలు చేసి ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన ఉమ్మడి భూమి ని కొనుగోలు చేశారు. నిర్ణయించి న ధర ప్రకారం కొంత డబ్బు చెల్లించాలి అనే కారణంతో సదరు వ్యక్తులు టిటిడి పేర మీద రిజిస్ట్రేషన్ చేయలేదు. దీంతో ఆ భూమి రికార్డుల ప్రకారం వాళ్ల పేరు మీదనే వస్తున్నది. అందువలన భూమి యజమానులకు సంబంధించిన ఓ వారసుడు కొంత స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టాడు. దీంతో ఈ విషయంపై కొందరు వ్యక్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ కృష్ణ అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణాన్ని వెంటనే ఆపేయాలని ఆదేశించారు.

ఇంద్రపాలనగరంలో హెల్త్‌క్యాంప్

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో బుధవారం రామన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్‌క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ యశోద హాస్పిటల్ వైద్యులు 150 మందిని పరీక్షించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. 15 మంది రక్తదానం చేయగా నల్లగొండ రెడ్‌క్రాస్ సొసైటీ రక్తాన్ని సేకరించింది. ఈ కార్యక్రమంలో యశోద ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శ్రీధర్, ప్రతిభ, సీత, సంతోష్, ఉమాదేవి రోగులను పరీక్షించి బీపీ, షుగర్, ఈసీజీ, టు డికో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రామన్నపేట ట్రెజరీ డాక్టర్ వనకంటి భాస్కరరావు, లయన్ యాపాల కృష్ణారెడ్డి, తాటికొండ సూర్యనారాయణ, మూల సిద్దప్ప, బోగోజు గోవ ర్ధనాచారి, పరమేష్, బొడ్డు శంకరయ్య బొడ్డు వెంకటేశం, కళ్లెం అనంతరెడ్డి, నంద్యాల భిక్షంరెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, జినుకుల ప్రభాకర్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మొగులయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాన్గాజు మొగులయ్య కుటుంబాన్ని బుధవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు. ప్రగాఢసానుభూతి తెలియజేశారు. కుటుంబానికి ఆర్థికసాయం అంద ‌జేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామశాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, కొల్లూరు మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గాదెపాక దీప, జోగయ్య, గాజుల దశరథ, భిక్షపతి, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

నాగారం ఎస్ఐగా ఐలయ్య

నాగారం:నాగారం ఎస్ఐగా ఐలయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నల్గొండ సీసీఎస్ ఎస్ఐగా పనిచేసి బదిలీపై నాగారం పోలీస్ స్టేషన్‌కి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన వెంకట్ రెడ్డి బదిలీపై నల్గొండ వీఆర్‌కి బదిలీపై వెళ్లినట్టు తెలిపారు.

ఎఫ్‌డీఓకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి సర్వేశ్వరరావు మంచిర్యాల ఫారెస్ట్ డివిజన్ కు బదిలీపై వెళ్తుండడంతో బుధవారం సాగర్ ఫారెస్ట్ డివిజన్ అటవీ శాఖ సిబ్బంది ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది సాధారణమని ప్రతి ఉద్యోగి తమ విధి నిర్వహణలో ఏ ప్రాంతమైనా బాధ్యతతో ఉండాలని సూచించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సర్వేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఆర్వో రాఘవేంద్ర రావు, సాయి ప్రకాష్, స్థానిక అటవీ శాఖ అధికారులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

2న శివాలయంలో మాసకల్యాణం

నకిరేకల్ :నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆగస్టు 2వ తేదీన శుక్రవారం మాసశివరాత్రి సందర్భంగా మాసకల్యాణం నిర్వహిస్తున్నట్లు శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్ తెలిపారు. ఉదయం 6.30 గంటలకు అభిషేకం, 10 గంటలకు రుద్రహోమం, 11 గంటలకు పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభావంగా నిర్వహించడం జరుగుతుందని, అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.